www.bharathasakthi.com

# భారత్ శక్తి

VOICE OF INDIAN

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి : 21 | సంచిక : 39 | హైదరాబాద్ | సోమవారం,జులై 13 , 2026 | పేజీలు : 12 | వెల : 1.00

## ఇరాన్ ప్రతీకార చర్యలు


### అమెరికా స్థావరాలపై భీకర దాడులు, హార్మూజ్ మూసివేత



మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. తమ దేశ దక్షిణ ప్రాంతాలపై అమెరికా సైన్యం దాడులకు పాల్పడిందని ఆరోపిస్తూ ఇరాన్ తీవ్రంగా స్పందించింది. దీనికి ప్రతీకారంగా జోర్డాన్, ఖతార్, ఒమన్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఆదివారం దాడులు చేసినట్టు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది. అంతటితో ఆగకుండా హార్మూజ్ జలసంధిని తదుపరి ఆదేశాలు

2లో..

# నోటీసులతో సాగతీత?




▶ హైరైజ్ కమిటీ మాయాజాలం ▶ ప్రదీప్ కన్స్ట్రక్షన్స్ అక్రమ సౌదాలు?

▶ నాటి టీఎస్-బీపాస్ అక్రమ దందా? ▶ బడా బాబులకు టౌన్ ప్లానింగ్ జీ హుజూర్?



**చట్టం బడా బాబులకైతే చుట్టం! హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలో నిబంధనలను నిలువునా ముంచేస్తూ, ప్రదీప్ కన్స్ట్రక్షన్స్ 17 అంతస్తుల అక్రమ సౌధానికి పచ్చజెండా ఊపిన టౌన్ ప్లానింగ్ అధికారుల 'మూటల' భక్తికి జోహార్లు. నిన్న టీఎస్-బీపాస్, నేడు బిల్డ్ నౌ... పోర్టల్స్ పేర్లు మారినా తెరవెనుక చీకటి దందాల రూటు మారలేదనే విమర్శలు వస్తున్నాయి.సామాన్యుడి గుడిసెపై ప్రతాపం చూపే వ్యవస్థ, వందల కోట్ల సామ్రాజ్యాల ముందు మోకరిల్లడం మన నయా పారదర్శకతకు నిదర్శనం. పర్యావరణాన్ని బలిపెడుతూ, చారిత్రక సంపదను మింగేస్తున్న ఈ అధికార తిమింగలాల గుట్టు రట్టు చేసే 'హైరైజ్' అనుమతుల లోతైన అవినీతి కథనం ఇది.**

**హైదరాబాద్ : జులై 12 భారత శక్తి,** చట్టం సామాన్యుడికి ఒకలా... బడా బాబులకు మరోలా పనిచేస్తుందా? నిబంధనల పేరుతో సామాన్యుల ఇళ్లను కూల్చేందుకు ఉరుకులు పరుగులు పెట్టే టౌన్ ప్లానింగ్ అధికారులు, వందల కోట్ల సామ్రాజ్యం ఉన్న బడా బిల్డర్ల ముందు మోకాళ్లపై సాగిలపడుతున్నారా? అంటే అవుననే అంటోంది నగరంలో వెలుగుచూసిన తాజా భవన నిర్మాణ అనుమతుల స్కామ్! గత ప్రభుత్వ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన టీఎస్-బీపాస్ (TS-bPASS) చట్టాన్ని, అందులోని లొసుగులను వాడుకుని హుస్సేన్ సాగర్ పరివాహక ప్రాంతంలో (FTL/Buffer Zone) ప్రదీప్ కన్స్ట్రక్షన్స్ అనే సంస్థకు ఏకంగా 17 అంతస్తుల హైరైజ్ బిల్డింగ్‌కు అనుమతులు జారీ చేయడం ఇప్పుడు తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఈ వ్యవహారంలో టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు, హైరైజ్ బిల్డింగ్ కమిటీ పాత్రపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

2లో..

## ముగిసిన ఎస్.జానకి అంత్యక్రియలు

### అనంతలోకాలకు గానకోకిల

- మైసూరులో ప్రభుత్వ లాంఛనాలతో ఎస్. జానకి అంత్యక్రియలు
- హెచ్‌డీ కోటె తాలూకాలోని ఫామ్‌హౌస్‌లో ముగిసిన అంతిమ సంస్కారాలు
- మహారాజా కాలేజీ గ్రౌండ్స్‌లో పార్థివదేహానికి నివాళులర్పించిన ప్రముఖులు
- వేలాదిగా తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికిన అభిమానులు



ప్రముఖ గాయని, 'గాన కోకిల' ఎస్. జానకి అంతిమ యాత్ర ముగిసింది. ఆదివారం ఆమె అంత్యక్రియలు కర్ణాటక ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో జరిగాయి. మైసూరు జిల్లా హెచ్‌డీ కోటె తాలూకాలోని ఆమె వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యులు, అభిమానుల అశ్రునయనాల మధ్య తుది సంస్కారాలు నిర్వహించారు. జానకమ్మ మనవరాలు అప్సర వైద్యుల తుది కర్మలు జరిపించారు.

2లో..

## ఆ రెండు పార్టీలు 'రక్త కన్నీరు' నాగభూషణాన్ని మించి జీవిస్తున్నాయి

### - బండి సంజయ్ సెటైర్లు



**హైదరాబాద్ (భారత శక్తి):** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. 'కాంగ్రెస్ డైరెక్షన్.. బీఆర్ఎస్ యాక్షన్ మూవీ.. రక్త కన్నీరు-2' అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు రెండు

2లో..

# భవిష్యత్ పాలనకు 'కృత్రిమ మేధ' దిక్సూచి



## తెలంగాణ ప్రభుత్వ సంచలన నిర్ణయం!

- పరిపాలనలో వేగం, పారదర్శకత కోసం అధికారులకు 'ఏఐ' ప్రత్యేక శిక్షణ
- ప్రణాళిక శాఖ, 'టీజీ మ్యాథ్' సంయుక్త ఆధ్వర్యంలో సరికొత్త సాంకేతిక విప్లవం

**హైదరాబాద్, జులై 12 భారతశక్తి,** మారుతున్న కాలంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, భవిష్యత్ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం నడుం బిగించింది. పాలనా సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా అత్యాధునిక 'కృత్రిమ మేధస్సు' (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - AI) సాంకేతికతను ప్రభుత్వ యంత్రాంగంలోకి ప్రవేశపెడుతోంది. డిజిటల్ పరిపాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు ప్రభుత్వం ఒక భారీ ప్రణాళికను సిద్ధం చేసింది.

### నైపుణ్యాల పెంపే లక్ష్యం

రేపటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, నేడే బలమైన పునాదులు వేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం



ముందుకు సాగుతోంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మార్గదర్శకత్వంలో, ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో 'టీజీ మ్యాథ్' (తెలంగాణ మెషిన్ లెర్నింగ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ హబ్) భాగస్వామ్యంతో ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులకు 'కృత్రిమ మేధ నైపుణ్యాభివృద్ధి' (AI Upskilling), 'సామర్థ్య పెంపు' (Capacity Building) శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించింది.

### ప్రయోగాత్మక శిక్షణతో సరికొత్త మార్పులు

ఈ శిక్షణా కార్యక్రమాల ద్వారా అధికారులకు నిత్యజీవితంలో ఉపయోగపడే కృత్రిమ మేధ (Practical AI), సృజనాత్మక కృత్రిమ మేధ (Generative AI) అంశాలపై ప్రత్యక్షంగా

2లో..

## కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సింగరేణి భరోసా యాత్ర



**హైదరాబాద్ (భారత శక్తి):** కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సింగరేణి భరోసా యాత్రను భారతీయ జనతా పార్టీ చేపట్టనుంది. ఈ నెల 13, 14 తేదీల్లో ఈ యాత్రను నిర్వహించనుంది. హైదరాబాద్ నుంచి కొత్తగూడెం వరకు ఈ యాత్ర సాగనుంది. తొలి రోజు కొత్తగూడెం, మణుగూరు, భూపాలపల్లిలో ఈ యాత్రను నిర్వహిస్తుంది. అందులో భాగంగా సింగరేణి కార్మికులను బీజేపీ నేతలు కలవనున్నారు.

2లో..

## విరాళాల చోరీ నిందితులకు శిక్ష పడే వరకూ రెస్టు తీసుకోను: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ (భారత శక్తి)** అయోధ్య రామమందిర విరాళాల చోరీ విషయంలో బీజేపీని టార్గెట్ చేసిన ఆప్ అధినేత, మాజీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ ఆదివారం మరిన్ని విమర్శలు చేశారు. రాక్షస లక్షణాలు ఉన్న వారే సుందరకాండ పఠనాన్ని వ్యతిరేకిస్తారని అన్నారు. విరాళాల చోరీకి నిరసనగా ఆప్ ఆధ్వర్యంలో పలు ప్రాంతంలో సుందరకాండ పఠనం జరిగింది. ఈ చర్యను పొలిటికల్ గిమ్మిక్‌గా బీజేపీ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ ఎక్స్ వేదికగా ప్రతిదాడికి దిగారు. 'కలియుగంలో రాక్షస లక్షణాలు ఉన్న వారే సుందరకాండ పఠనాన్ని వ్యతిరేకిస్తారని శ్రీరాముడు చెప్పాడు. భగవంతుడు శ్రీరాముడి ఇంట్లో చోరీకి పాల్పడ్డ వారికి శిక్ష పడాలన్న సంకల్పంతో నేడు మేము సుందరకాండ పఠనాన్ని నిర్వహించాము' అని అన్నారు. నిందితులకు ఉరి శిక్ష పడే వరకూ తాము విశ్రమించేది లేదని చెప్పారు.ఢిల్లీలోని జపనీస్ పార్క్‌లో ఆప్ ఆధ్వర్యంలో ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కేజ్రీవాల్ బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు.

2లో..

## ప్రజల పాపం తగిలి కేసీఆర్ ఫాంహౌస్ పాలయ్యారు: మంత్రి కోమటిరెడ్డి



యాదాద్రి : మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆలేరు, భువనగిరి ప్రజల పాపం తగిలే కేసీఆర్ కాలు విరిగి ఫాంహౌస్ పాలయ్యారని విమర్శించారు. బస్వాపూర్, గందమల్లను త్వరలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణను మిగులు బడ్జెట్‌తో అప్పగిస్తే.. కేసీఆర్ రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు.ఆదివారం యాదాద్రి జిల్లాలోని వంగపల్లిలో హ్యామ్ ప్యాకేజీ-1లో భాగంగా రూ. 339.59 కోట్లతో నిర్మించే 109.30

2లో..

## ముంబై వెళ్లి పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

- భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ముంబయి ఆసుపత్రిలో పవన్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు
- పవన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి
- మూడున్నర గంటల పాటు సాగిన సంక్లిష్టమైన శస్త్రచికిత్స
- సినిమా షూటింగుల్లో అయిన పాత గాయాలతో బాధపడుతున్న పవన్



**అమరావతి (భారత శక్తి)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ముంబై వెళ్లి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్, ప్రస్తుతం ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కొద్దిసేపటి క్రితం ఆసుపత్రికి చేరుకున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్‌తో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నారాయణ కూడా పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ చాలాకాలంగా భుజం నొప్పితో ఇబ్బంది పడుతున్నారు. సినిమా షూటింగుల సమయంలో అయిన పాత

2లో..

# నోటీసులతో సాగతీత?







### నోటీసుల వెనుక 'అంతర్యం' ఏంటి?

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇరిగేషన్ విభాగం ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రా , మరియు జీహెచ్ఎంసీ సంయుక్తంగా రంగంలోకి దిగి ప్రదీప్ కన్స్ట్రక్షన్స్‌కు చెందిన 17 అంతస్తుల నిర్మాణం పూర్తిగా అక్రమమని తేల్చి, నోటీసులు జారీ చేసింది. అయితే ఇక్కడే అసలైన పరిశోధనాత్మక ప్రశ్న ఉద్భవిస్తోంది.మొదటి తప్పు ఎవరిది? రెవెన్యూ ఎంక్వయిరీ లేకుండా, ఇరిగేషన్ శాఖ నుంచి ఎలాంటి ఎన్ఓసీ (చీూజ) తీసుకోకుండా అసలు టౌన్ ప్లానింగ్ విభాగం ఈ స్కైస్క్రాపర్‌కు పచ్చజెండా ఎలా ఊపింది?హైరైజ్ కమిటీ ఉత్తి డొల్లేనా? నగరంలో బహుళ అంతస్తుల నిర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన 'హైరైజ్ బిల్డింగ్ కమిటీ' ఈ భారీ ఉల్లంఘనను ఎలా కళ్ళు మూసుకుని ప్రోత్సహించింది? దీని వెనుక చేతులు మారిన 'మూటల' కథ ఎంత?

### టీఎస్-బీపాస్ టెక్నాలజీ మాయాజాలం!

"నగరీకరణ సులభతరం, అవినీతి రహితం" అంటూ గత ప్రభుత్వం ప్రచారం చేసిన టీఎస్-బీపాస్ లోని పారదర్శకత లోపాన్ని ఈ ఘటన బట్టబయలు చేసింది. ఆన్‌లైన్ సిస్టమ్ అని చెబుతూనే, కీలకమైన చెరువుల ఎఫ్‌టీఎల్ (ఖీబశ్రీశ్రీ ఖుఅని ూవజవశ్రీ) మ్యాపులను, బఫర్ జోన్ డేటాను పబ్లిక్ పోర్టల్‌లో స్పష్టంగా ఉంచకుండా... చీకట్లో ఉంచారు. ఇదే అదునుగా సామాన్యుల అప్లికేషన్లను చిన్న చిన్న కారణాలతో రిజెక్ట్ చేసే అధికారులు, ప్రదీప్ రెడ్డి లాంటి బడా బాబుల ఫైళ్లను మాత్రం టేబుల్ కింద చేతులు మారుస్తూ క్షణాల్లో క్లియర్ చేసేశారు.నగర భవిష్యత్తును, పర్యావరణాన్ని, హుస్సేన్ సాగర్ వంటి చారిత్రాత్మక సంపదను ధ్వంసం చేస్తూ, బిల్డర్ల ప్రయోజనాల కోసం సంతకాలు పెడుతున్న ఉన్నతాధికారులు ఒక నిజాన్ని గ్రహించాలి. సమాజానికి మీరు చేస్తున్న ఈ ద్రోహం క్షమించరానిది. కేవలం తాత్కాలిక స్వార్థం కోసం చట్టాన్ని తుంగలో తొక్కిన వారు భవిష్యత్తులో లి'సంఘవిద్రోహులు'లిగా చరిత్ర పుటల్లో నిలిచిపోవడం ఖాయం.ఇదిలా ఉండగా ప్రభుత్వం కేవలం నోటీసులతో కాలయాపన చేయకుండా, ఈ అక్రమ అనుమతుల వెనుక ఉన్న టౌన్ ప్లానింగ్ తిమింగలాలను, హైరైజ్ కమిటీ సభ్యులను సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి ఆస్తుల లెక్కలు తీలిస్తే అప్పుడు ప్రభుత్వం పై కూడా ప్రజలకు నమ్మకం కలుగుతుంది.

# ఇరాన్ ప్రతీకార చర్యలు



జారీ చేసే వరకు మూసివేస్తున్నట్లు స్పష్టం చేసింది. తమ అధికారిక మీడియా సంస్థ సెపాహ్ న్యూస్ ద్వారా ఐఆర్జీసీ ఈ వివరాలు వెల్లడించింది. తమ దక్షిణ తీరప్రాంతాల్లోని పలు సైనిక స్థావరాలు, కమ్యూనికేషన్ టవర్లపై యూఎస్ వైమానిక దాడులు చేసిందని పేర్కొంది. దీనికి ప్రతీకారంగా మూడు దశల్లో దాడులు చేశామని తెలిపింది. మొదటి దశలో జోర్డాన్‌లోని ప్రిన్స్ హసన్ ఎయిర్‌బేస్‌ను లక్ష్యంగా చేసుకుని, అక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్ల హ్యాంగర్‌ను ధ్వంసం చేశామని వివరించింది. రెండో దశలో ఖతార్‌లోని అల్ ఉదెయిద్ ఎయిర్‌బేస్‌పై దాడి చేసి, కమాండ్ సెంటర్‌తో పాటు ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ నిర్వహణ కేంద్రాలను ధ్వంసం చేశామని పేర్కొంది. మూడో దశలో ఒమన్‌లోని దుక్మ్ పోర్టులో ఉన్న అమెరికా లాజిస్టికల్ కేంద్రాలపై భారీ దాడి చేశామని తెలిపింది. ఇరాన్ సైన్యం కూడా కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై కమికాజే డ్రోన్లతో దాడులు చేసిందని, రాడార్ సైట్లు, ఆయుధ డిపోలను ధ్వంసం చేసిందని వెల్లడించింది. అమెరికా మళ్లీ దాడులకు పాల్పడితే మరింత తీవ్రమైన ప్రతిచర్యలు ఉంటాయని ఐఆర్జీసీ హెచ్చరించింది. అమెరికా జోక్యం ఆగే వరకు హర్మూజ్ జలసంధి మీదుగా ఏ నౌకనూ అనుమతించబోమని స్పష్టం చేసింది.

## విరాళాల చోరీ నిందితులకు శిక్ష పడే వరకూ రెస్టు తీసుకోను: కేజ్రీవాల్


ఓట్ల కోసం రామనామాన్ని బీజేపీ వాడుకుంటోందని అన్నారు. మరోవైపు, ఆప్ చర్యలను డ్రామా అంటూ బీజేపీ కొట్టిపారేసింది. కేజ్రీవాల్ ఒక పొలిటికల్ హిందూ అని విమర్శించింది. 'నేడు కేజ్రీవాల్ మరోసారి మనకు శ్రీరాముడిని గుర్తు చేశారు. మళ్లీ ఆయన నాటకాలు మొదలయ్యాయి. 2024 జనవరిలో కూడా ఇలాగే చేశారు. అప్పట్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో డ్రామాకు తెరతీశారు. మళ్లీ అవే చర్యలను మొదలెట్టారు. పబ్లిక్ మాత్రం ఆయనను నమ్మే స్థితిలో లేరు' అని ఢిల్లీ బీజేపీ ప్రెసిడెంట్ హర్ష్ మల్హోత్రా విమర్శించారు.

## ప్రజల పాపం తగిలి కేసీఆర్ ఫాంహౌస్ పాలయ్యారు: మంత్రి కోమటిరెడ్డి

కిలోమీటర్లతో కూడిన 7 రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. తాను ఎంపీగా పోటీ చేస్తే సొంత డబ్బులతో ఆలేరు ప్రజలు గెలిపించారని తెలిపారు. ఎంపీగా ఉన్నప్పుడు కొట్లాడి వంగపల్లి అండర్ పాస్ మంజూరు చేయించినట్లు వెల్లడించారు. పాలసంఘం చైర్మన్‌గా ఉన్నప్పుడు బీర్ల ఐలయ్య ఎలా ఉన్నారో, ఎమ్మెల్యేగా అయిన తర్వాత కూడా అలానే ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి ప్రశంసించారు. బీర్ల ఐలయ్యను మళ్లీ గెలిపిస్తే మంత్రిని చేస్తామని మాటిచ్చారు. రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ తాము నెరవేరుస్తున్నామని స్పష్టం చేశారు. ఆలస్యమైనా అన్నింటినీ అమలు చేస్తున్నామని తెలిపారు. పదవుల కోసం నేతలు కొట్లాడుకోవద్దని సూచించారు. ఆలేరు, భువనగిరి ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. పేదోళ్లకు నాణ్యమైన విద్యను అందించడానికి నల్గొండలో ఏసీ కండీషన్‌తో స్కూల్ కట్టించానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రకృతి ఒడిలో ప్రపంచ స్థాయి ఆరోగ్య కేంద్రం

### - నగరవాసులకు మానసిక ఉల్లాసం, సహజసిద్ధ వైద్యం అందించడమే లక్ష్యం



తుక్కుగూడ, జూలై 12 (భారత శక్తి ): కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న నగర జీవనానికి దూరంగా, ప్రకృతి ఒడిలో ఆహ్లాదాన్ని పంచేందుకు తుక్కుగూడ సమీపంలోని లేమూరులో సరికొత్తగా 'ట్వైలా ఫార్మ్స్ అండ్ రిసార్ట్స్' (Twyla Farms and Resorts) ఏర్పాటయింది. నిర్వాహకుడు రామకృష్ణ రాజు (బ్యాంక్ రాజు) తన చిన్ననాటి స్నేహితులైన ప్రముఖులతో కలిసి ఈ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు.

### - ప్రముఖుల సమక్షంలో వైభవంగా ప్రారంభోత్సవం

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు దేవనాథ రామానుజ జీయర్ స్వామి ముఖ్యఅతిథిగా హాజరై, ఆశీస్సులు అందజేశారు.

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ప్రచార కమిటీ చైర్మన్,





మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, కర్ణాటక శాసనమండలి సభ్యుడు (ఎమ్మెల్సీ) తిప్పన్న కంకనూర్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ ఈ వేడుకలో పాల్గొని రిసార్ట్స్ ప్రాంగణాన్ని సందర్శించారు.

### - ప్రపంచ స్థాయి ఆరోగ్య కేంద్రం (వెల్‌నెస్ సెంటర్)

ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ.. కేవలం వినోదం, విడిది కోసమే కాకుండా, ప్రకృతిసిద్ధమైన వాతావరణంలో సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు ఇక్కడ ప్రపంచ స్థాయి 'ఆరోగ్య కేంద్రాన్ని' (వెల్‌నెస్ సెంటర్) ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆధునిక ఒత్తిళ్లతో సతమతమవుతున్న నగరవాసులకు ఇలాంటి కేంద్రాలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని, ప్రశాంతతను ఇస్తాయని ఆయన పేర్కొన్నారు.

### - రసాయన రహిత హరిత వాతావరణం"

ఎలాంటి పురుగుమందులు (ఫెస్టిసైడ్స్) వాడకుండా, పూర్తిగా సహజసిద్ధమైన పద్ధతుల్లో ఈ ఫామ్‌ను అభివృద్ధి చేయడం గొప్ప విషయం. పర్యావరణాన్ని కాపాడుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు ఇలాంటి రిసార్ట్స్ ఎంతో దోహదపడతాయి."

**- మధుయాష్కీ గౌడ్, మాజీ ఎంపీ**

నగరానికి చేరువలోనే ఉంటూ, గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా పచ్చదనంతో ముస్తాబైన 'ట్వైలా ఫార్మ్స్ అండ్ రిసార్ట్స్' రాబోయే రోజుల్లో పర్యాటకులను, ప్రకృతి ప్రేమికులను విశేషంగా ఆకట్టుకోనుందని నిర్వాహకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## ముగిసిన ఎస్.జానకి అంత్యక్రియలు

అంతకుముందు, జానకమ్మ పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం మైసూరులోని మహారాజా కాలేజీ గ్రౌండ్స్‌లో ఉంచారు. తమ అభిమాన గాయనిని కడసారి చూసేందుకు అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖులు వేలాదిగా తరలివచ్చారు. భారతీయ సంగీతానికి ఆమె చేసిన సేవలను గౌరవిస్తూ, పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు. వయో సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న 88 ఏళ్ల జానకి, శనివారం మైసూరులోని అపోలో ఆసుపత్రిలో గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆరు దశాబ్దాలకు పైగా సాగిన తన అద్భుత ప్రస్థానంలో తెలుగు, తమిళం, కన్నడ సహా 20కి పైగా భాషల్లో 48,000కు పైగా పాటలు పాడి ఆమె చరిత్ర సృష్టించారు. ఆమె విశిష్ట గాత్రానికి నాలుగు జాతీయ పురస్కారాలు కూడా లభించాయి.జానకి మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సంగీత దర్శకుడు ఇళయరాజా సహా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె భౌతికంగా దూరమైనా, తన గాత్రంతో ఎప్పటికీ జీవించే ఉంటారని అభిమానులు భావోద్వేగానికి గురయ్యారు.

## భవిష్యత్ పాలనకు 'కృత్రిమ మేధ' దిక్సూచి

శిక్షణ ఇవ్వనున్నారు. పరిపాలనలో ఎదురయ్యే సవాళ్లకు సాంకేతిక పరిష్కారాలను కనుగొనడంపై సమగ్ర అవగాహన కల్పిస్తారు. డిజిటల్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను సామాన్యుడికి మరింత చేరువ చేయడమే కాకుండా, పరిపాలనా రంగంలో కృత్రిమ మేధను ఒక తిరుగులేని శక్తంగా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది.

### 'టీజీ మ్యాథ్' ఒక సాంకేతిక దార్శనికుడు

భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం (DST), తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక సంస్థే ఈ 'టీజీ మ్యాథ్'. ఇది దేశంలోనే ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉత్కృష్ట కేంద్రంగా (Center of Excellence) గుర్తింపు పొందింది.

**ఆవిష్కరణలకు వేదిక:** ప్రణాళిక శాఖతో కలిసి పనిచేస్తున్న ఈ సంస్థ, రాష్ట్రంలో సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇప్పటికే 180కి పైగా సరికొత్త సాంకేతిక స్టార్టప్ కంపెనీలకు అండగా నిలుస్తూ, వినూత్న ఆలోచనలను ఆర్థిక వ్యవస్థకు, సామాజిక ప్రయోజనాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతోంది.పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని విస్తరించడం, బాధ్యతాయుతమైన పద్ధతిలో కృత్రిమ మేధ వినియోగాన్ని ప్రోత్సహించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యాలు.

### దేశానికే ఆదర్శంగా తెలంగాణ

కృత్రిమ మేధ రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలపడమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమం కేవలం ఉద్యోగుల నైపుణ్యాల పెంపుకే పరిమితం కాకుండా, డిజిటల్ పరిపాలనలో దేశంలోనే తెలంగాణను ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ సరికొత్త ప్రయత్నాలు భవిష్యత్ పాలన రూపురేఖలను మార్చడమే కాకుండా, ప్రజలకు అత్యుత్తమ ఫలితాలను అందిస్తాయని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోంది.

## ముంబై వెళ్లి పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

గాయాలు ఇప్పుడు తీవ్రం కావడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవలి ఎన్నికల ప్రచార సమయంలో కూడా తీవ్రమైన నొప్పిని భరిస్తూనే ఆయన కూటమి తరఫున ప్రచారం నిర్వహించారు. ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో వైద్యుల బృందం పవన్ కల్యాణ్‌కు సుమారు మూడున్నర గంటల పాటు శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. ఇటీవలే సైనస్ సమస్యకు కూడా ఆయన ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలిసిందే. తాజాగా భుజం శస్త్రచికిత్స అనంతరం పవన్ కల్యాణ్ కోలుకుంటున్నారు.

## ఆ రెండు పార్టీలు 'రక్త కన్నీరు' నాగభూషణాన్ని మించి జీవిస్తున్నాయి

పార్టీల నేతలు రక్తకన్నీరు సినిమా చూపిస్తున్నారని విమర్శించారు. 'రక్త కన్నీరు' నాగభూషణాన్ని మించి నటనలో జీవిస్తున్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. బీఆర్ఎస్ కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని నీళ్ల పాల్జేసిందని ఆరోపించారు.ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ సర్కార్ కాళేశ్వరాన్ని కోమాలోకి నెట్టిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. ఈ రెండు పార్టీల పాపాలకు తెలంగాణ రైతన్నలే బలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చేతకానితనాన్ని ఎన్డీఎస్ఏపై నెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించడం ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. డ్యామ్ సేఫ్టీ యాక్ట్-2021 ప్రకారం బ్యారేజీల యజమాని తెలంగాణ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ కమిటీలు సలహాలు మాత్రమే ఇస్తాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.

### బ్యారేజీ మరమ్మతులు చేయాల్సింది కాంగ్రెస్ సర్కార్‌నే..

బ్యారేజీ మరమ్మతు పనులు చేయాల్సింది కాంగ్రెస్ సర్కార్‌నే... బాధ్యత వహించాల్సింది కూడా ఈ ప్రభుత్వానిదేనని బండి సంజయ్ స్పష్టం చేశారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ ఇప్పటికే మూడుసార్లు నివేదిక ఇచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదు? అని ప్రశ్నించారు. పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని పదేపదే చెప్పినా ఎందుకు పెడచెవిన పెడుతున్నారు? అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ సర్కార్ చేతగానితనాన్ని కేంద్రంపై నెట్టడం సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌కు అలవాటుగా మారిందని మండిపడ్డారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని, బాధ్యులను జైల్లో వేస్తామని గతంలో కాంగ్రెస్ ప్రకటించలేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. అధికారంలోకి వచ్చాక రూ.లక్ష కోట్ల అవినీతిపై విచారణ జరపకుండా రూ.9 వేల కోట్ల అవినీతిపై విచారణకే పరిమితమైంది నిజం కాదా? అని నిలదీశారు. ఆ కేసులో సూత్రధారులను అరెస్ట్ చేసి జైల్లో వేయకుండా సీబీఐ దర్యాప్తు చేయాలంటూ కేంద్రంపై రుద్ది తప్పుకున్నది నిజం కాదా? అని అడిగారు. కాళేశ్వరంపై విజిలెన్స్ నివేదిక ఇస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అని బండి సంజయ్ ప్రశ్నించారు.

### విజిలెన్స్ నివేదికను బయటపెట్టే దమ్ముందా?..

అసలు విజిలెన్స్ నివేదికను బయటపెట్టే దమ్ముందా? అని బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాపాలను రేవంత్‌రెడ్డి మోయడం వెనుక మతలబు ఏమిటి? అని నిలదీశారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కాళేశ్వరం మరమ్మతుల విషయంలోనూ రెండున్నరేళ్లు జాప్యం చేసింది మీరు కదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజల నుంచి ఒత్తిడి వస్తుంటే చర్చను దారి మళ్లించేందుకు ఎన్డీఎస్ఏకు అప్పగిస్తామంటూ కేంద్రంపై నెట్టాలని చూస్తున్నారని ఆగ్రహించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతి, నిర్లక్ష్యం, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతో గోదావరి జలాలను తెలంగాణ ప్రజలు వినియోగించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికైనా రాజకీయ డ్రామాలు పక్కనపెట్టాలని హితవు పలికారు. ఎన్డీఎస్ఏ సిఫార్సులను యుద్ధప్రాతిపదికన అమలు చేయాలని సూచించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రైతుల ఆగ్రహానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ బలికాక తప్పదని బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు.

## కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సింగరేణి భరోసా యాత్ర

14వ తేదీన భూపాలపల్లి కేటీకే 8 మైన్ వద్ద కార్మికులతో సమావేశం కానున్నారు. అక్కడి నుంచి తాడిచర్ల మైన్స్‌కు వారు చేరుకుంటారు. గోదావరి ఖని ఓపెన్ కాస్ట్ వద్ద కార్మికులతో బీజేపీ నేతలు భేటీ కానున్నారు. అనంతరం శ్రీరాంపూర్ 3 మైన్స్ విజిటింగ్‌తోపాటు కార్మికులతో వారంతా ఇంటరాక్షన్ అవుతారు. ఆపై మంచిర్యాలలో ఈ యాత్ర ముగియనుంది. రెండు రోజుల పాటు సాగే ఈ యాత్రలో 4 జిల్లాల్లో మూడు సభలు, ఐదు చోట్ల కార్మికులతో ముఖాముఖి, సమావేశాలను బీజేపీ నేతలు నిర్వహించనున్నారు.41 వేల మంది సింగరేణి కార్మికులు, దాదాపు 30 వేలకు పైగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి భరోసా కల్పించడంలో భాగంగా బీజేపీ ఈ యాత్ర చేపడుతుంది. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, తెలంగాణ బీజేపీ చీఫ్ ఎన్. రామచందర్ రావుతోపాటు బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ యాత్రలో పాల్గొనున్నారు.

# సంపాదకీయం

భారత శక్తి
VOICE OF INDIAN

## ముప్పేట దాడిలో పాకిస్తాన్

పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో దశాబ్దాలుగా కొనసాగుతున్న స్వాతంత్ర్య ఉద్యమం ఇప్పుడు కొత్త రూపం తీసుకుంది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) పాకిస్తాన్ భద్రతా దళాలను మాత్రమే కాకుండా, చైనా ప్రయోజనాలను కూడా నేరుగా లక్ష్యంగా చేసుకుంటోంది. ఇటీవలి దాడులు ఈ మార్పును స్పష్టంగా చూపిస్తున్నాయి. చైనా?పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ) ప్రాజెక్టుల భద్రతపై ఇది తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది.గ్వాదర్ పోర్టు సమీపంలోని జివానీ ప్రాంతంలో జరిగిన ఇటీవలి ఘటనలో బీఎల్‌ఏ పాకిస్తాన్ సైన్యానికి చెందిన రాడార్ స్టేషన్, ఎయిర్ స్టేషన్ ఔట్‌పోస్టుపై దాడి చేసింది. ఈ ప్రాంతానికి సమీపంలో చైనాకు సంబంధించిన స్థావరం ఉండటం వల్ల ఈ దాడి చైనాపై కూడా ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. గ్వాదర్ పోర్టుకు సుమారు 60 కిలోమీటర్ల దూరంలో జరిగిన ఈ దాడి, హోర్ముజ్ జలసంధికి సమీపంలో ఉండటం వల్ల వ్యూహాత్మక ప్రాధాన్యతను సంతరించుకుంది. బీఎల్‌ఏ మందుగుండు వాహనంతో ఆత్మాహుతి దాడి చేసినట్లు సమాచారం. దీంతో పాకిస్తాన్ భద్రతా దళాల్లో భారీ ప్రాణనష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇంతకు ముందు బీఎల్‌ఏ నాలుగైదు ప్రధాన వంతెనలను పేల్చివేసి, ఇప్పుడు తీర భద్రతా దళాలపై కూడా దాడులు చేస్తోంది. బీఎల్‌ఏ తన స్వంత నేవీ ఫోర్స్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు ప్రకటనలు వచ్చాయి. గతంలో కోస్ట్ గార్డ్ సిబ్బందిపై దాడులు జరిపి, ముగ్గురిని చంపినట్లు బీఎల్‌ఏ పేర్కొంది.చైనా ఇప్పటికే పాకిస్తాన్ భద్రతా ఏర్పాట్లపై నమ్మకం కోల్పోయి, తన స్వంత రక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుంది. అయినప్పటికీ, ఇలాంటి ఘటనలు చైనా పెట్టుబడుల భద్రతను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. చైనా?పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో కీలక భాగం. గ్వాదర్ పోర్టు ద్వారా చైనాకు అరేబియన్ సముద్రంలో ప్రత్యక్ష ప్రవేశం లభిస్తుంది. ఈ ప్రాంతంలో దాడులు పెరగడం వల్ల ప్రాజెక్టుల అమలు ఆలస్యం కావడం, ఖర్చులు పెరగడం, పెట్టుబడిదారుల నమ్మకం తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. బీఎల్‌ఏ దాడులు ఇప్పుడు చైనా నియంత్రణలో ఉన్నట్లు భావించే ప్రాంతాల్లోకి విస్తరించాయి. ఇది చైనా ప్రణాళికలను భంగపరచడమే కాకుండా, పాకిస్తాన్‌తో చైనా సంబంధాలను కూడా పరీక్షిస్తోంది. చైనా ఇప్పటికే ఉలిక్కిపడి, భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేసుకుంటోంది.బీఎల్‌ఏ దాడులు ఇప్పుడు మరింత సంఘటితంగా, వ్యూహాత్మకంగా మారాయి. గ్వాదర్ పోర్టును తదుపరి టార్గెట్‌గా ఎంచుకోవచ్చని చర్చలు జరుగుతున్నాయి. బీఎల్‌ఏ తన దాడుల వీడియోలు, సాక్ష్యాలతో సహా విడుదల చేస్తోంది. దీని వల్ల ప్రచారం విస్తృతంగా వ్యాపిస్తోంది. అయితే పాకిస్తాన్ అధికారులు ఈ ఘటనల గురించి బహిరంగంగా మాట్లాడడం లేదు. పత్రికల్లో కూడా విస్తృతంగా కవరేజ్ రావడం లేదు. ఇది ప్రభుత్వం దాడుల పరిమాణాన్ని తక్కువ చేయడానికి లేదా చైనా పెట్టుబడులపై నమ్మకం కల్పించడానికి చేస్తున్న ప్రయత్నంగా కనిపిస్తోంది. అయినప్పటికీ, బీఎల్‌ఏ ప్రచారం వల్ల వాస్తవాలు సామాజిక మాధ్యమాల్లో వ్యాపిస్తున్నాయి.ఈ దాడుల నేపథ్యంలో అమెరికా బలూచ్ ఉద్యమానికి మద్దతు ఇస్తోందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇది చైనా ప్రభావాన్ని అడ్డుకోవడానికి భాగంగా ఉండవచ్చని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇవి ఇప్పటికి అనుమానాలే. చైనా బలూచిస్తాన్ నుంచి వెళ్లిపోవాలనే ఉద్దేశంతో బీఎల్‌ఏ ఈ దాడులు చేస్తోందని కూడా భావన ఉంది. గ్వాదర్ పోర్టు, సమీప ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు కొనసాగితే, చైనా తన ప్రాజెక్టులను పునఃసమీక్షించవచ్చు లేదా భద్రతా ఖర్చులను బాగా పెంచవచ్చు.బలూచిస్తాన్ సమస్య ఇప్పుడు స్థానిక స్థాయిని దాటి ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలను కలిగిస్తోంది. చైనా, పాకిస్తాన్ మధ్య సంబంధాలు బలంగా ఉన్నప్పటికీ, భద్రతా సవాళ్లు రెండు దేశాలను కూడా ఒత్తిడిలోకి తెస్తున్నాయి.జైష్ ఎ మహ్మద్‌కు కేటాయించిన భూమి సుమారు 5 ఎకరాలు. ఒక ఎకరం సుమారు 4,800 గజాలకు సమానం కాబట్టి మొత్తం స్థలం 24,000 గజాలు అవుతుంది. సాధారణంగా ఒక వ్యక్తిని సమాధి చేయడానికి 6 గజాలు సరిపోతాయని పరిగణిస్తే, ఈ భూమిలో సుమారు 4 వేల మంది వరకు సమాధి చేయవచ్చు. ఇంత పెద్ద ప్రాంతాన్ని కేటాయించడం సాధారణం కాదు. ఇది భవిష్యత్తులో ఎక్కువ సంఖ్యలో మరణాలను ఊహించి లేదా ఇప్పటికే జరిగిన పెద్ద నష్టాలను సూచిస్తోంది.ఈ సమాధి స్థలాలు ఆపరేషన్ సిందూర్ అనే సైనిక చర్యతో నేరుగా ముడిపడి ఉన్నాయి. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం లష్కర్ ఎ తోయిబా, హిజ్బుల్ ముజాహిద్దీన్, జైష్ ఎ మహ్మద్‌తోపాటు మరో రెండు ఉగ్రవాద సంస్థలకు చెందిన మొత్తం 11 స్థావరాలపై దాడి చేసింది. బ్రహ్మోస్ క్షిపణులు ఉపయోగించి ఈ దాడులు నిర్వహించారు.

నివేదికల ప్రకారం వందల మంది ఉగ్రవాదులు ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఉమర్ అనే ఒక్క వ్యక్తి మాత్రమే బతికి ఉన్నట్లు సమాచారం.ఈ వైరల్ ఫోటోలు, స్థల కేటాయింపులను పరిశీలిస్తే ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాద సంస్థలపై ఎంత బలమైన దెబ్బ తగిలించిందో అర్థమవుతుంది. ఒక్క జైష్ ఎ మహ్మద్‌కే 5 ఎకరాలు కేటాయించడం, మిగతా సంస్థలకు ప్రత్యేక స్థలాలు ఇవ్వడం. ఇవి అన్నీ ఒకేసారి జరిగిన పెద్ద మరణాలను సూచిస్తున్నాయి. 4 వేల మంది వరకు సమాధి చేయగల స్థలం కేటాయించడం అంటే ఆ సంస్థలు తమ సభ్యులను కోల్పోయిన స్థాయి చాలా ఎక్కువగా ఉందని చెప్పవచ్చు. బ్రహ్మోస్ వంటి అధునాతన క్షిపణులతో ఏకకాలంలో బహుళ స్థావరాలపై దాడి చేయడం భారత సైన్యం యొక్క ఖచ్చితత్వం, సామర్థ్యం, ఉగ్రవాద వ్యతిరేక నిబద్ధతను చూపిస్తోంది.

ఒక్క ఉమర్ మాత్రమే బతికి ఉండటం మిగతా వారందరూ ఆ దాడిలో చనిపోయినట్లు స్పష్టం చేస్తోంది. ఇది పాకిస్తాన్ భూభాగం నుంచి నడిచే ఉగ్రవాద కార్యకలాపాలకు తీవ్రమైన ఎదురుదెబ్బగా మారింది.అవి ఆపరేషన్ సిందూర్ విజయం, ఉగ్రవాద సంస్థలకు కలిగిన భారీ నష్టానికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

ఇలాంటి చర్యలు సరిహద్దు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో భారత్ తీసుకుంటున్న చర్యల ప్రభావాన్ని మరింత స్పష్టంగా చూపుతాయి.బీఎల్‌ఏ దాడులు ఇలాగే కొనసాగితే, సీపీఈసీ ప్రాజెక్టుల వేగం మందగించడం, ప్రాంతీయ అస్థిరత పెరగడం తప్పదు. ఈ పరిస్థితి బలూచిస్తాన్‌లోని స్థానిక గుర్తింపు, వనరుల పంపిణీ సమస్యలను పరిష్కరించకపోతే, మరింత తీవ్రమవుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# ఆర్సీపురంలో మాంగళ్య షాపింగ్ మాల్ నూతన శాఖ ప్రారంభం

## – ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటి రాశీ ఖన్నా

హైదరాబాద్ జూలై 12, (భారత శక్తి ): ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ 'మాంగళ్య షాపింగ్ మాల్' తన 31వ శాఖను ఆర్సీపురంలో నూతనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి చలనచిత్ర నటి రాశీ ఖన్నా ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం ఆమె మాల్‌లోని పలు విభాగాలను సందర్శించారు. నటిని చూసేందుకు స్థానిక ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ఈ సందర్భంగా రాశీ ఖన్నా మాట్లాడుతూ, ఆర్సీపురం పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ మాల్ నాణ్యమైన దుస్తులను అందుబాటులోకి తెచ్చిందని, వినియోగదారులు దీనిని ఆదరిస్తారనే నమ్మకం ఉందని పేర్కొన్నారు.

### - రూ. 99 నుండి లక్ష రూపాయల వరకు శ్రేణి

2012లో వరంగల్‌లో మొదటి శాఖను ప్రారంభించిన మాంగళ్య సంస్థ, ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తరించింది. నాణ్యమైన వస్త్రాలను సామాన్యులకు సైతం అందుబాటు ధరల్లో అందించడమే తమ విజయ రహస్యమని సంస్థ డైరెక్టర్లు పుల్లూరు నరసింహమూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్,



పుల్లూరు అరుణ్‌కుమార్ తెలిపారు.

సొంత మగ్గాలపై నేసిన చేనేత వస్త్రాలను ఆధునిక మార్కెట్ ధోరణులకు (ట్రెండ్స్‌కు) అనుగుణంగా రూపొందిస్తున్నట్లు వారు వివరించారు. మహిళలు, పురుషులు, యువత మరియు పిల్లల దుస్తులతో పాటు పెళ్ళిళ్లకు ప్రత్యేకమైన వివాహ వస్త్రాల కలెక్షన్లను ఇక్కడ అందుబాటులో ఉంచామన్నారు. రూ. 99 లతో ప్రారంభమై రూ. 1 లక్ష ధర వరకు అన్ని రకాల బడ్జెట్లలో



దుస్తులు లభిస్తాయని, పెళ్లి షాపింగ్ కోసం స్థానికులు ఇకపై సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

### - తమిళనాడుకూ విస్తరణ ప్రణాళికలు

ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో సేవలందిస్తున్న ఈ సంస్థ, రాబోయే రోజుల్లో మరో 10 కొత్త శాఖలను ప్రారంభించడమే కాకుండా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. కుటుంబ సమేతంగా విచ్చేసి నూతన షాపింగ్ అనుభూతిని పొందాలని ఆర్సీపురం ప్రజలను డైరెక్టర్లు కోరారు.

# ముందస్తు పరీక్షలతోనే సంపూర్ణ ఆరోగ్యం

## – పారిజాత నరసింహారెడ్డి




బడంగ్‌పేట్: జులై 12 భారతశక్తి, ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముందస్తు ఆరోగ్య పరీక్షల ద్వారానే రోగాల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో గల బడంగ్‌పేట్ విభాగంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సహారా ఆసుపత్రి మరియు ధర్మశాస్త్ర స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని పారిజాత నర్సింహారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు.



### - నిత్య జీవితంలో వ్యాయామం తప్పనిసరి

ఈ సందర్భంగా జరిగిన సభలో మాజీ మేయర్ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి సరైన వైద్యం తీసుకోవడం ద్వారా ప్రాణాపాయాల నుండి తప్పించుకోవచ్చని సూచించారు. నిత్య జీవితంలో వ్యాయామాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని, శారీరక శ్రమ ద్వారానే మానసిక, శారీరక దృఢత్వం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. పేదల చెంతకు వైద్య సేవలను తీసుకువచ్చిన సహారా ఆసుపత్రి యాజమాన్యానికి, ధర్మశాస్త్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

"సకాలంలో చేసుకునే వైద్య పరీక్షలు ప్రాణాలను కాపాడుతాయి. నిరుపేదలకు ఇటువంటి ఉచిత శిబిరాలు ఎంతో మేలు చేకూరుస్తాయి."

**- చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి**



### - నిరుపేదలకు అండగా వైద్య సేవలు

ఈ ఉచిత శిబిరంలో వందలాది మంది ప్రజలకు ఉచితంగా రక్త పరీక్షలు, బీపీ, చక్కెర వ్యాధి పరీక్షలతో పాటు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని పెద్ద సంఖ్యలో ఉపయోగించుకున్నారు.

### - కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:

ఈ కార్యక్రమంలో మాజీ పురపాలక సంఘ సభ్యులు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, నయన చారి, పెద్దబావి బాబు, గిరి ముదిరాజ్, కృష్ణ రెడ్డి, బద్దం రాము గౌడ్, భీమిడి చంద్రపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మి, వైద్యులు ఎస్. నరేష్, బొక్క శ్రీను, వినోద్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్‌లో ఆరుగురి హత్య..

## – బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సబితా ఇంద్రారెడ్డి, నరేందర్ రెడ్డి

### – రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందజేసిన అవినాష్ రెడ్డి
### – రూ. కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

షాబాద్, జూలై 12 (భారత శక్తి ప్రతినిధి): షాబాద్ మండల కేంద్రంలో శనివారం జరిగిన ఆరుగురి దారుణ హత్య ఉమ్మడి రంగారెడ్డి జిల్లాను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ఆదివారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కొడంగల్ మాజీ శాసనసభ సభ్యుడు పట్నం నరేందర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ప్రాంతీయ నియోజకవర్గ సభ్యుడు (జడ్పీటీసీ) పట్నం అవినాష్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### - రూ. 5 లక్షల తక్షణ సాయం

బాధిత కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి తన వంతు సహాయంగా బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. కష్టకాలంలో కుటుంబాన్ని



ఆదుకునేందుకు తమ వంతు మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

### - రూ. కోటి డిపాజిట్ చేయాలి
### - సబితా ఇంద్రారెడ్డి డిమాండ్

ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ఇంతటి ఘోర కలి కలిగించిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబం పేరిట రూ. 1 కోటి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని కోరారు. అలాగే, ఈ ఘటనతో దిక్కుతోచని స్థితిలో పడిన వికలాంగురాలైన బాధిత బాలిక సోదరి మేఘనను ప్రభుత్వమే సంపూర్ణంగా ఆదుకోవాలని




డిమాండ్ చేశారు.

### - పోలీసుల నిర్లక్ష్యంపై చర్యలకు డిమాండ్

లైంగిక నేరాల నుండి పిల్లల సంరక్షణ చట్టం (పోక్సో) పరిధిలోకి వచ్చే ఈ కేసులో స్థానిక పోలీసులు వ్యవహరించిన తీరుపై సబితా ఇంద్రారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ పరామర్శించిన వారిలో జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ కృష్ణారెడ్డి, భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు రాజేందర్ గౌడ్, నరసింహారెడ్డి, వెంకట్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# సంస్కృతి రక్షణలో యువత పాత్ర అభినందనీయం

### - బంజారా కాలనీ యువత రూపొందించిన దృశ్య కావ్యం (వీడియో సాంగ్) ఆవిష్కరణ
### - వ్యసనాలకు దూరంగా ఉండి కళలు, క్రీడల్లో రాణించాలి: కళ్లెం నవజీవన్ రెడ్డి





హయత్‌నగర్, జూలై 12 (భారత శక్తి ప్రతినిధి): భాష, సంస్కృతుల పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలోని బంజారా భవనంలో, బంజారా కాలనీకి చెందిన యువతీ యువకులు తమ మాతృభాషలో రూపొందించిన ఒక అద్భుతమైన దృశ్య కావ్యాన్ని (వీడియో సాంగ్‌ను) శనివారం ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, తమ సొంత భాషా సంస్కృతులను కాపాడుకునేందుకు యువత చేస్తున్న ఈ ప్రయత్నం ఎంతో ప్రశంసనీయమన్నారు. నేటి తరం యువత మత్తు పదార్థాలు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. విలువైన సమయాన్ని చదువు, ఉపాధి, క్రీడలు, కళలు మరియు సాంస్కృతిక రంగాలపై కేటాయించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఇలాంటి సృజనాత్మక ఆలోచనలు యువతకు సమాజంలో మంచి గుర్తింపును తీసుకువస్తాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలతో తమ ప్రతిభను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ, యువతకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ వినూత్న గీతం ఘన విజయం సాధించాలని ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, పార్టీ నాయకులు రఘుపతి నాయక్, శంకర్ నాయక్, అమల్ నాయక్, భరత్ నాయక్, కాలనీ వాసులు పాంతు, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్పల్లి, జూలై 12(భారత శక్తి ):**ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలో జరుగుతున్న సర్ ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి పరివేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని కోరారు. బిఎల్ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో తమ పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు, బూతు లెవెల్ అధికారులు సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించేందుకు బిఎల్ఓలు కృషి చేయాలని, నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ స్మరణ కార్యక్రమం




జగిత్యాల, జూలై 12 (భారత శక్తి ప్రతినిధి): ధర్మపురి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు అరికిల్ల సతీష్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మండల అధ్యక్షుడు, కమలాపూర్ సర్పంచ్ కుమ్మరి తిరుపతి, బీజేపీ జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ పాల్గొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాకుండా సమాన హక్కుల కోసం సాగిన మహా ఉద్యమమని, ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం, రిజర్వేషన్, సమాన ఓటు హక్కు, ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం వంటి హక్కులు బలపడ్డాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారపెల్లి రాజమల్లయ్య, కోరుగంటి కిరణ్, ములుగురి రాజన్న, తరాల కార్తీక్, సిగిరి దాసు, అనంతుల లక్ష్మన్, చెందోలి శ్రీనివాస్, దుర్గం రవీందర్, మరంపెల్లి గంగన్న, మొదిగం శ్రీనివాస్, ఉపరపు రాయనర్సు, రాయిల్లా రవికుమార్, వెలుగు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ జర్నలిస్టుల హక్కుల సాధనకు
# ఐక్యంగా ముందుకు రావాలి

- జగిత్యాలలో క్యాదాసు స్వామికి ఘన సన్మానం




**జగిత్యాల, జూలై 12 (భారత శక్తి ప్రతినిధి):** తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా నియమితులైన క్యాదాసు స్వామిని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కట్కూరి మల్లేష్ శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జనగాం శేఖర్, సీనియర్ జర్నలిస్టు ఆరిఫొద్దిన్, న్యాయవాది రషీద్ భాయ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. వక్తలు మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ జర్నలిస్టులను ఐక్యం చేసి త్వరలో జిల్లా మహాసభను విజయవంతంగా నిర్వహించి జిల్లా కమిటీని ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ఎస్సీ,ఎస్టీ వర్గాల జర్నలిస్టుల హక్కుల సాధన కోసం అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## కలిసికట్టుగా జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం
# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- చల్‌గల్‌లో కేంద్రీయ విద్యాలయానికి భూమిపూజ



**జగిత్యాల, జూలై 12 (భారత శక్తి ప్రతినిధి):** జగిత్యాల జిల్లా అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం చల్‌గల్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయానికి భూమిపూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. కేంద్రీయ విద్యాలయం కోసం ఐదు ఎకరాల భూమిని రాష్ట్ర మంత్రివర్గం ఆమోదంతో కేటాయించామని తెలిపారు. భూమి కేటాయింపునకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంలో 50 శాతం సీట్లు స్థానిక విద్యార్థులకు, మిగిలిన 50 శాతం సీట్లు త్రివిధ దళాలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు కేటాయిస్తామని తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, మేడిపల్లి సత్యం విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు..!




కడప, జూలై 12(భారత శక్తి ): చిన్న కుటుంబం--సంతోషకర కుటుంబం అనే భావనతో పాటు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఇంచార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రవి బాబు పిలుపునిచ్చారు.ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో విస్తృత స్థాయిలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. రవి బాబు మాట్లాడుత సమాజంలో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, కుటుంబ నియంత్రణ, మాతా--శిశు ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రణాళిక ప్రకారం, పాఠశాల ఆరోగ్య కార్యక్రమం, రాష్ట్ర బాలల ఆరోగ్య సంరక్షణ (ఆర్‌బీఎస్‌కే) బృందాల సమన్వయంతో జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల్లో ఏదైనా ఆరోగ్య సమస్య ఎదురైతే ప్రారంభ దశలోనే గుర్తించి అవసరమైన చికిత్స అందించేలా చర్యలు చేపట్టారు.ఆర్‌బీఎస్‌కే జిల్లా సమన్వయకర్త డాక్టర్ ఆరీఫ్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు మాతా--శిశు సంరక్షణ, పోషకాహారం, తల్లిపాల ప్రాధాన్యం, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. యువతకు కుటుంబ నియంత్రణ పద్ధతులు, ఆరోగ్యకర జీవనశైలి, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించినట్లు చెప్పారు.(జిల్లా కార్యక్రమాల నిర్వహణ అధికారి డాక్టర్ మిస్సెబ్ ఆధ్వర్యంలో గ్రామ, వార్డు సచివాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆశా కార్యకర్తలు, సహాయక నర్సు మిడ్‌వైఫ్‌లు, ఇతర ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ రవీంద్ర రెడ్డి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి





**ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జూలై12:**లయన్ కె సుధాకర్ రెడ్డి పాస్ట్ లయన్స్ గవర్నర్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ పోతన్న ఆధ్వర్యం లో ఆటో నగర్ లో ని అంధుల పాఠశాలలో చెట్లు నాటడం జరిగింది.ఈ సందర్భంగా ప్రెసిడెంట్ అడ్వొకేట్ సింగారం శ్రీకర్ మాట్లాడుతూ పర్యావరణం లో ని కాలుష్యం ని అరికట్టడానికి చెట్లు దోహదపడుతాయి అందుకే ప్రతిఒక్కరు ఒక మొక్క నాటాలి అని అన్నారు.ఈ కార్యక్రమలో ప్రెసిడెంట్ లయన్ శ్రీకర్ , డిస్ట్రిక్ట్ కాబినెట్ మెంబెర్ లయన్ ఆడెపు రవీందర్ ,లయన్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రత్యేక సహాయ కేంద్రాలను పరిశీలించిన మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి



**మేడిపల్లి, జూలై 12(భారత శక్తి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ మేడిపల్లి ప్రాంతంలో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్ ) కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రాలను మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి సందర్శించి పరిశీలించారు.పర్వతపూర్ చౌరస్తాలోని గాంధీ విగ్రహం వద్ద, విష్ణుపురి కాలనీలోని హనుమాన్ ఆలయం వద్ద, గణేష్ నగర్‌లోని ఎల్లమ్మ గుడి సమీపంలో, మేడిపల్లిలోని బొద్రాయి వద్ద మరియు ధరణి కాలనీ లో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాలను ఆయన పరిశీలించి, బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ లతో మాట్లాడి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరునికి అత్యంత విలువైన రాజ్యాంగబద్ధమైన హక్కు అని పేర్కొన్నారు. సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఓటర్ల జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకోవాల్సిన వారు, పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు చేయించుకోవాల్సిన వారు, అలాగే పేర్ల తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులు సమర్పించాల్సిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి,కర్రె బలరాం,అయిలయ్య యాదవ్,మహ్మద్ మజర్, బర్రె నాగరాజు, నాగరాజు, కాటపాక కుమార్, జయేందర్, దేవ్ సింగ్,పంగ రాజు, ప్రణయ్, శరత్ గౌడ్, సాయిరాం గౌడ్, వెంకటేష్ గౌడ్, మహేశ్వరప్ప, శ్యాం, అనిల్, భరత్, బిట్టు, మహిళా నాయకులు ఎన్ ఎన్ కె దుర్గా, అంజమ్మ,తండా పరమేశ్వరి మరియు మేడిపల్లి డివిజన్కి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు మరియు పలు కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంపై అడిగినందుకు దాడి ఆరుగురిపై కేసు నమోదు.



**భారత శక్తి న్యూస్, రాజన్న సిరిసిల్ల, జూలై 12:** కారును ద్విచక్ర వాహనంతో ఢీకొట్టడమే కాకుండా, ఎందుకు ఢీకొట్టావని ప్రశ్నించినందుకు ఓ యువకుడితో పాటు అతని తండ్రిపై ఆరుగురు వ్యక్తులు కలిసి దాడి చేసిన ఘటనపై ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్సై కే. రాహుల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దేవుని గుట్ట తండాకు చెందిన గుగులోతు నిఖిల్ (22) నిన్న సాయంత్రం కారులో ఎల్లారెడ్డిపేటకు వచ్చి, తిరిగి తన గ్రామానికి బయల్దేరాడు. రాత్రి 8 గంటల ప్రాంతంలో గొల్లపల్లి గ్రామానికి చేరుకోగానే, ఓ వ్యక్తి తన ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి నిఖిల్ కారును బలంగా ఢీకొట్టాడు.దీనిపై నిఖిల్ సదరు వాహనదారుడిని ప్రశ్నించగా, అతను అసభ్య పదజాలంతో దూషించాడు. అంతటితో ఆగక, తన వారికి ఫోన్ చేసి అక్కడికి రప్పించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న మరో ఐదుగురు వ్యక్తులు కలిసి నిఖిల్ పై చేతులతో విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారు. ఈ విషయం తెలుసుకుని నిఖిల్ తండ్రి భీమ్ సింగ్ అక్కడకు చేరుకోగా, వారిని కూడా బూతులు తిడుతూ తీవ్రంగా కొట్టారు. బాధితుడు నిఖిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై రాహుల్ రెడ్డి పేర్కొన్నారు.

## హత్య కేసులో నిందుతుడు అరెస్ట్,
# రిమాండ్‌కి తరలింపు

- నిందుతుని వద్ద ఒక ద్విచక్ర వాహనం
- చంపడానికి ఉపయోగించిన బండరాయి స్వాధీనం.
- వివరాలు వెల్లడించిన పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.



**రాజన్న సిరిసిల్ల, జూలై 12(భారత శక్తి ):** హత్య కేసులో నిందుతుడుని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించిన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పుప్పాల శ్రీకాంత్, తండ్రి: రాజయ్య, వయస్సు: 35 సంవత్సరాలు, నివాసం: బి .వై నగర్, సిరిసిల్ల, ప్రస్తుతం న్యూ అర్బన్ కాలనీ, వేములవాడ నివాసం ఉంటున్నాడు. ఈసందర్భంగా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పుప్పాల శ్రీకాంత్ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. అయితే గత కొంతకాలంగా మద్యానికి బానిసై ఎలాంటి పని చేయకుండా జల్సాలకు అలవాటు పడ్డాడు. దీంతో కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతుండటంతో, సుమారు ఆరు సంవత్సరాల క్రితం అతని భార్య ఇద్దరు పిల్లలతో కలిసి అతడిని విడిచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి శ్రీకాంత్ తన తల్లితో కలిసి సిరిసిల్లలోని బి.వై. నగర్‌లో అద్దె ఇంట్లో నివసిస్తూ, మద్యం సేవించడానికి డబ్బులు ఇవ్వాలని ఆమెను తరచూ వేధించేవాడు. సుమారు ఐదు నెలల క్రితం అతని తల్లి తన సోదరుడు రాగుల ఎల్లయ్య ఇంటికి వెళ్లగా, అక్కడికి చేరుకున్న శ్రీకాంత్ డబ్బులు ఇవ్వాలని తన తల్లిని అసభ్య పదజాలంతో దూషిస్తూ గొడవకు దిగాడు. దీనిని గమనించిన రాగుల ఎల్లయ్య, తల్లిని ఎందుకు వేధిస్తున్నావని శ్రీకాంత్‌ను అందరి సమక్షంలో తీవ్రంగా మందలించి, కర్రతో కొట్టి, అసభ్య పదజాలంతో తిట్టాడు. ఈ సంఘటనను శ్రీకాంత్ తీవ్ర అవమానంగా భావించి, తన మేనమామ రాగుల ఎల్లయ్యపై తీవ్ర కక్ష పెంచుకున్నాడు. ఎలాగైనా అతన్ని హత్య చేసి, తనను చూసి అందరూ భయపడేలా చేయాలని, అలాగే తన జల్సాలకు డబ్బులు అడిగినప్పుడల్లా ఇస్తారని భావించాడు. అంతేకాకుండా, రాగుల ఎల్లయ్యకు భార్య, పిల్లలు లేరనే విషయాన్ని ఆసరాగా తీసుకొని, అతన్ని హత్య చేస్తే అతని ఇల్లు తనకు దక్కుతుందని కూడా పథకం వేసుకున్నాడు. అనంతరం సుమారు నాలుగు నెలల క్రితం శ్రీకాంత్ తల్లి మరణించడంతో, తన ఖర్చులకు డబ్బులు ఇచ్చే వారు ఎవరూ లేకపోవడంతో, మేనమామను హత్య చేసి ఆయన ఇంటిని స్వాధీనం చేసుకుని,ఆ ఇంటిని అమ్మగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేయాలని గట్టిగా నిర్ణయించుకున్నాడు. తేదీ 04-07-2026న సిరిసిల్ల మార్కెట్‌లో తన మేనమామ రాగుల ఎల్లయ్యను చూసిన నిందితుడు పుప్పాల శ్రీకాంత్, ముందుగా వేసుకున్న పథకం ప్రకారం అతడిని పెద్దూరు శివారుకు తీసుకెళ్లి కల్లు, మద్యం తాగించాడు. బాధితుడు మత్తులోకి వెళ్లిన తర్వాత గొంతు నులిమి హత్య చేయడానికి ప్రయత్నించగా ప్రతిఘటించడంతో, సమీపంలో ఉన్న బండరాయితో తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం శవాన్ని పాత బట్టలతో కప్పి అక్కడి నుంచి వెళ్లిపోయాడు.మరుసటి రోజు నిందితుని పెద్దమ్మ బిడ్డ అయిన రాగుల శారద,రాగుల ఎల్లయ్య కన్పించకుండా పోయాడని, సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు పెట్టిందని తెలుసుకొని హైదరాబాద్‌కు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా, సిరిసిల్ల ఎల్లమ్మ చౌక్ వద్ద పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సి.ఐ తెలిపారు.

## నిజాంపేట్ డిగ్నిటీ గృహాల్లో మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి రూ.45 లక్షల నిధులు

- భూమి పూజలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్, జూలై 12(భారత శక్తి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట్ 2దీఎఖ డిగ్నిటీ గృహాల సముదాయంలో మల్టీపర్పస్ హాల్ నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.45 లక్షల నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి నిరంతర కృషి ఫలితంగా ఈ నిధులు మంజూరు కావడం పట్ల 2దీఎఖ హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 2దీఎఖ హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మల్టీపర్పస్ హాల్ నిర్మాణ స్థలంలో ప్రత్యేక భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొలన్ హన్మంత్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కమిటీ సభ్యులు కొలన్ హన్మంత్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించి, కాలనీ అభివృద్ధికి అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, “నిజాంపేట్ 2దీఎఖ లబ్ధిదారుల సౌకర్యార్థం మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి రూ.45 లక్షల నిధులు మంజూరు కావడం ఎంతో సంతోషకరం. పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, కాలనీల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ఈ నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి కుత్బుల్లాపూర్ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను” అని అన్నారు. ఈ కార్యక్రమంలో 2దీఎఖ హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో కాలనీ నివాసితులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారతంలోని రహదారుల సమగ్ర డిజిటల్ వ్యవస్థతో అత్యవసర, వాణిజ్య సేవలు మరింత చేరువ

పౌరుల గ్రామీణ భారతావనిలోని రహదారుల అనుసంధాన సమగ్ర వ్యవస్థ దేశాభివృద్ధితో పాటుగా ప్రజల జీవితాల్లో సౌలభ్యాన్ని తీసుకోస్తుంది. ఈ దిశగా భారత ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఇందులో కోసం ప్రభుత్వ సమగ్ర విధానాన్ని పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రూపొందించి, పలు మంత్రిత్వ శాఖలు, విభాగాలు, ఏజెన్సీలు కలిసి అమలు చేసేలా చేస్తోంది. పలు ప్రభుత్వ పథకాల కింద నిర్మించిన విస్తృతమైన గ్రామీణ రోడ్డు నెట్‌వర్క్ భారతదేశంలో ఉంది. అయితే, గ్రామాల లోపల ఉండే అంతర్గత రోడ్లను ఎప్పుడూ క్రమబద్ధీకరించి డాక్యుమెంట్ చేయడం లేదా మ్యాపింగ్ చేయడం జరగలేదు. దీంతో గ్రామంలోని వైద్య అత్యవసర పరిస్థితికి స్పందించే అంబులెన్స్ తరచుగా సరైన మార్గాన్ని కనుగొనడంలో, ఏదైనా ప్రమాదం, సంఘటన జరిగినప్పుడు సహాయక చర్యలు కోసం ఫైర్ ఇంజన్లు, పోలీసు వాహనాలు వంటి అత్యవసర సేవలు, తపాలా ఉద్యోగులు, కొరియర్, ఇతర వాణిజ్య సేవలు గ్రామంలోని ఖచ్చితమైన చిరునామాకు చేరుకోలేకపోవడం వంటి నిత్య సమస్యలు తలెత్తుతున్నాయి. డిజిటల్ మ్యాప్‌లు, నావిగేషన్ అప్లికేషన్‌లు గ్రామాలలో అన్ని మార్గాలను చూపించలేకపోతున్నాయి.

భారతదేశంలోని ప్రతి గ్రామంలోని ప్రతి రోడ్డుకు ఒక ప్రత్యేకమైన, గుర్తించదగిన పేరు, కోడ్ ఉండాలి, అది సైన్‌బోర్డ్ పై కనిపించాలి, డిజిటల్ మ్యాప్‌లో గుర్తించబడి జాతీయ డేటాబేస్‌కు అనుసంధానం అవ్వాలి. గ్రామీణ ప్రాంతాల్లోని పౌరులకు జీవన సౌలభ్యాన్ని తీసుకురావడమే దీని 'గ్రామ అంతర్గత రోడ్ల కోడింగ్ మరియు గ్రేడింగ్ విధాన ప్రతిపాదన' లక్ష్యం. తద్వారా వైద్య, తపాలా, పరిపాలనా లేదా వాణిజ్యపరమైన ఏదైనా సేవ గ్రామంలోని ఏ చిరునామాకైనా త్వరగా, గందరగోళం లేకుండా చేరుకోగలదు.

ఈ వ్యవస్థ గ్రామంలోని అన్ని రోడ్ల కోసం సరళమైన మూడు-స్థాయిల వర్గీకరణను చేస్తుంది. ముఖ్య రహదారి: గ్రామం గుండా వెళ్ళే లేదా గ్రామాన్ని ఒక చివర నుండి మరొక చివరకు అనుసంధానించే ప్రధాన రహదారికా మెయిన్ రోడ్ 1, మెయిన్ రోడ్ 2 ఇలా క్రమ పద్ధతిలో నంబర్లు ఇస్తారు. ఒకే క్రమంలో సమాంతర రోడ్లు ఉన్నచోట, స్పష్టత కోసం అక్షరాలను జోడిస్తారు, ఉదాహరణకు, మెయిన్ రోడ్ 6ఊ లేదా మెయిన్ రోడ్ 6దీ. క్రాస్ రోడ్: ముఖ్య రహదారిని క్రాస్ లేదా దాటే రోడ్లు. వీటిని కూడా క్రాస్ రోడ్ 1, క్రాస్ రోడ్ 2 ఇలా క్రమ పద్ధతిలో నంబర్లు ఇస్తారు. ఇతర రోడ్డు / కనెక్టెడ్ రోడ్డు: ముఖ్య రహదారి నుండి విడిపోయే చిన్న సందులు, మార్గాలు. వీటికి వరుసగా కోడ్‌లు కేటాయించబడతాయి. ఉదాహరణకు, అండర్ రోడ్ 1, అండర్ రోడ్ 2.

ప్రతి రోడ్డుకు రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు దాని లొకేషన్‌ను గుర్తించేలా అక్షరాలు, సంఖ్యల కలయికతో కూడిన కోడ్ కేటాయించబడుతుంది. ఉదాహరణకు: మహారాష్ట్ర, థానే జిల్లా, భివాండిలోని ఒక ప్రధాన రహదారికి ఈ విధంగా కోడ్ చేయవచ్చు: ూణ=-వీఎ-ుచీ-దీఎఔ-001. దాని నుండి విడిపోయే గ్రామ రోడ్డుకు ఇలా కోడ్ చేయవచ్చు: ఎ=-వీఎ-ుచీ-దీఎఔ-001-1. దానిని క్రాస్ రోడ్డుకు ఇలా కోడ్ చేయవచ్చు: ×ఎ=-వీఎ-ుచీ-దీఎఔ-జ=1. ఈ ఫార్మాట్ పీఎంజీసీవై యొక్క ప్రస్తుత జాతీయ రోడ్డు కోడింగ్ ప్రమాణాలకు మరియు ప్రభుత్వ డేటాబేస్‌లలో ఉపయోగించే లోకల్ గవర్నమెంట్ డైరెక్టరీ కోడ్‌లకు పూర్తిగా అనుకూలంగా ఉంటుంది.
ప్రతి రోడ్డుకు తపాలా శాఖ అభివృద్ధి చేసిన జియో-స్పేషియల్ ఐడెంటిఫైయర్ అయిన డిజిపిన్ కోడ్ ట్యాగ్ చేయబడుతుంది. డిజిపిన్ ఒక లొకేషన్ యొక్క ఖచ్చితమైన అక్షాంశ మరియు రేఖాంశ కోఆర్డినేట్లను అందిస్తుంది. ఇది నావిగేషన్ సిస్టమ్‌లు, డిజిటల్ మ్యాప్‌లకు అనుకూలంగా ఉండేలా చేస్తుంది. ఇది ప్రతి గ్రామ రోడ్డుకు డిజిటల్ ప్రపంచంలో ఖచ్చితమైన లొకేషన్ చిరునామా ఉండేలా చూస్తుంది.

పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ అభివృద్ధి చేసిన జియోస్పేషియల్ ప్లానింగ్ మరియు మానిటరింగ్ అప్లికేషన్ 'గ్రామ్ మంచిత్ర'. ఇది అన్ని రోడ్డు కోడ్‌లు, డిజిపిన్ కోడ్‌లు, ఎల్జీడి కోడ్‌లు, పీఎంజీసీవై డేటాను ఒకచోట చేర్చే కేంద్ర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌గా పనిచేస్తుంది. అధికారులు, ప్లానర్లు, పౌరులు ఈ ఒకే సమీకృత ప్లాట్‌ఫారమ్ ద్వారా గ్రామ రోడ్లను వీక్షించవచ్చు, శోధించవచ్చు, పర్యవేక్షించవచ్చు. ఈ రోడ్ల సైన్‌బోర్డులు క్యూఆర్ కోడ్‌లను కలిగి ఉంటాయి. ఇవి నివాసితులు, ప్రయాణికులు, డెలివరీ సిబ్బంది, అత్యవసర స్పందనదారులకు సులభంగా అర్థమయ్యేలా అన్ని రోడ్డు గుర్తులు స్థానిక భాష, రోమనైజ్డ్ ఇంగ్లీష్ రెండింటిలోనూ ఉంటాయి. సైన్‌బోర్డుపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసే వ్యక్తి గ్రామ్ మంచిత్ర ద్వారా రోడ్డు సమాచారం, నిర్వహణ చరిత్ర, నావిగేషన్ డేటాను యాక్సెస్ చేయగలరు.

ఈ విధానంపై ప్రజా సంప్రదింపుల పత్రాలను ప్రజల ముందుకు మైగవ్ పోర్టల్ ద్వారా తీసుకురావడమైంది. మీ అభిప్రాయాలను సమర్పించేందుకు చివరి తేదీ 14 జూలై 2026. పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ పౌరులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, విద్యావేత్తలు మరియు ప్రైవేట్ రంగ సంస్థల నుంచి అభిప్రాయాలను ఆహ్వానిస్తోంది.

ఈ వ్యవస్థ అమలులోకి వస్తే, అత్యవసర స్పందన, చివరి మైలు వరకు సేవల డెలివరీ, ప్రభుత్వ పథకాల అమలు మెరుగుగా నిర్వహించబడతాయి మరియు పర్యవేక్షించబడతాయి. రోడ్డు పనులలో పారదర్శకత డిజిటల్ నావిగేషన్, పరిపాలనా సామర్థ్యంతో పాటుగా ఇది అనేక రంగాలలో స్పష్టమైన మెరుగుదలలను అందిస్తుంది.

# నేడు వంగపల్లిలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

**- హాజరు కానున్న మంత్రి కోమటిరెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు**

**- సుమారు 224 కోట్లతో హ్యామ్ రోడ్లకు శంకుస్థాపన**



**భారత శక్తి, జూలై 12 (యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి):** భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రజాపాలన లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ పదేళ్ల ఫాం హౌస్ పాలనలో గ్రామాలు, మండల, జిల్లాల్లోని రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయని అందుకే ప్రజలకు రవాణా మెరుగుపరచడానికి హ్యామ్ అనే సరికొత్త వ్యవస్థ ద్వారా రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కూడా కేటాయించిందన్నారు. నేడు వంగపల్లి గ్రామంలో ఐదు నియోజకవర్గాలకు చెందిన హ్యామ్ రోడ్ల నిర్మాణానికి సంబందించిన పైలాన్ ఆవిష్కరణకు రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కానున్నారని ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలోని రోడ్ల కోసం సుమారు 224 కోట్ల రూపాయల నిధులు కేటాయించారని వాటికి నేడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎరుకల చైతన్య మహేందర్ రెడ్డి, నూతనంగా నియామకమైన పిఏసిఎస్ చైర్మన్లు, కౌన్సిలర్లు బూడిద మధు, ముక్కర్ల మల్లేష్ యాదవ్, నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, కానుగు బాలరాజు గౌడ్, ఇంజ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించిన తర్వాతే గ్రేటర్ ఎన్నికలు నిర్వహించాలి

**- భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్**

**- హామీల సాధన కోసం జరిగే గాంధీభవన్ ముట్టడికి చిలుకూరు నుంచి భారీగా తరలిరావాలని పిలుపు**


**సూర్యాపేట , జూలై 12(భారత శక్తి ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే అమలు చేసి, వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించిన తర్వాతే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు నిర్వహించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం చిలుకూరు గ్రామ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని, ముఖ్యంగా ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా వికలాంగుల సామాజిక భద్రతా పెన్షన్‌ను రూ. 6,000లకు పెంచాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని (ఆర్టీసీ) బస్సుల్లో వికలాంగులకు 100 శాతం రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీకి వెంటనే ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనమై ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖను వేరుచేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం 2016లో వికలాంగుల రక్షణకై తీసుకు వచ్చిన వికలాంగుల అట్రాసిటీ చట్టం--2016ను సమర్థవంతంగా అమలు చేసి, చట్టం నిబంధనల మేరకు అన్ని రంగాల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించడంతోపాటు, కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ



మేరకు తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించేలా తెలంగాణ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లో ఒక మహిళ వికలాంగురాలికి, ఒక పురుష వికలాంగుడికి గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లోను వికలాంగులకు అవకాశం కల్పించి వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగునే మంత్రిగా నియమించాలని, రాష్ట్రంలో నూతన పింఛన్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, త్వరలో లక్షలాదిమంది వికలాంగులతో చేపట్టే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్ ముట్టడికి చిలుకూరు గ్రామం నుంచి వికలాంగులు ఎక్కువ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం మండల విద్యార్థి భాగం నాయకులు యరగాని బజార్, సంఘం చిలుకూరు గ్రామ శాఖ నాయకులు కస్తూరి వీరబాబు, గజ్జి సైదులు, కిట్టమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

**- శ్రీకారం హాస్పిటల్ శిశు వైద్య నిపుణులు డాక్టర్. గడ్డం దయానంద్ రెడ్డి.**



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూలై 12 (భారత శక్తి ) వర్షాకాలంలో చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని భైంసా పట్టణంలోని శ్రీకారం హాస్పిటల్ శిశు వైద్య నిపుణులు డా. గడ్డం దయానంద్ రెడ్డి సూచించారు. వర్షాకాలంలో వైరల్ జ్వరాలు, దగ్గు, జలుబు, వాంతులు, విరేచనాలు వంటి వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున చిన్నారుల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దన్నారు. పిల్లలకు తప్పనిసరిగా మరిగించి చల్లార్చిన నీటినే తాగించాలని, పరిశుభ్రమైన, తాజాగా వండిన ఆహారాన్ని మాత్రమే అందించాలని సూచించారు. ఇంటి పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచడంతో పాటు దోమలు, ఈగలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. చిన్నారులు తరచూ చేతులు కడుక్కునే అలవాటు చేసుకోవాలని, జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి వైద్యుల సలహా సూచనలు పాటిస్తే చిన్నారులను అనారోగ్య సమస్యల నుంచి కాపాడవచ్చని డా. గడ్డం దయానంద్ రెడ్డి పేర్కొన్నారు.

## లెజెండ్ స్టేట్స్ కాలనీలో మౌలిక సదుపాయాలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు



**కుత్బుల్లాపూర్, జూలై 12(భారత శక్తి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి పరిధిలోని లెజెండ్ స్టేట్స్ కాలనీలో మౌలిక సదుపాయాలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాలనీ నివాసితులు ఈరోజు ప్రత్యేకంగా సమావేశమై, తమ సమస్యలను వివరించేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సమావేశానికి హాజరైన కొలన్ హన్మంత్ రెడ్డికి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానికులు తాము ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాల సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. కాలనీవాసుల సమస్యలపై ఆయన తక్షణమే సానుకూలంగా స్పందించారు. సమావేశ ప్రాంగణం నుంచే కొలన్ హన్మంత్ రెడ్డి మున్సిపల్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. లెజెండ్ స్టేట్స్ కాలనీలోని మౌలిక సదుపాయాల కొరతను వారి దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరలోనే అవసరమైన నిధులను మంజూరు చేసి, కాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. తమ సమస్యలపై త్వరితగతిన స్పందించి అధికారులతో మాట్లాడిన కొలన్ హన్మంత్ రెడ్డికి కాలనీ కమిటీ సభ్యులు, నివాసితులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లెజెండ్ స్టేట్స్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారం

**- కొత్త బోరు మోటార్‌ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, జూలై 12(భారత శక్తి ):** బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని 12వ బ్లాక్ నుండి 27వ బ్లాక్ వరకు ఉన్న ఎనిమిది బ్లాక్‌లలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొనడంతో ఆయా బ్లాక్‌ల కాలనీవాసులు గత వారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన హన్మంత్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి కొత్త బోరు మోటార్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. అధికారుల సహకారంతో బోరు మోటార్ ఏర్పాటు పూర్తికాగా, ఈరోజు హన్మంత్ రెడ్డి స్వయంగా దానిని ప్రారంభించి కాలనీవాసులకు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అరికెల విజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీర రెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్ రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతగింది సురేష్, 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మన్నె కుమార్, బాలరాజు, శ్రీను, హేమలత, రజియా, కమలమ్మ, డీసీసీ జనరల్ సెక్రటరీ రమ్య, సుధారాణి, సోమరాజు తదితరులు, అలాగే పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యను వెంటనే పరిష్కరించిన కొలన్ హన్మంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## హరీష్ రావు సమావేశాన్ని విజయవంతం చేయాలి

**- జిన్నారం మున్సిపల్ బీఆర్ఎస్ నేతల పిలుపు**



**జిన్నారం, జూలై 12 (భారత శక్తి న్యూస్):** మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొనే నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని జిన్నారం మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిన్నారం జి. వెంకటేశం గౌడ్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ నకిర్తి జనార్ధన్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాయికోటి రాజేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిన్నారం జి. వెంకటేశం గౌడ్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ నకిర్తి జనార్ధన్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాయి కోటి రాజేష్ మాట్లాడుతూ రేపు జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ఎస్.ఐ.ఆర్. అవగాహన సభ్యత్వ నమోదు సమావేశం విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి జిన్నారం మున్సిపల్ పరిధి నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని నాయకులు సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 273వ డివిజన్ నిజాంపేట్ అధ్యక్షులు కోటపాటి మురళి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 12(భారత శక్తి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 273వ డివిజన్ నిజాంపేట్ కాంగ్రెస్ అధ్యక్షులు కోటపాటి మురళి జన్మదినం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటపాటి మురళి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు


## "ఒక్క మొక్క.. భవిష్యత్ తరాలకు జీవన భరోసా."



**ఖుత్బుల్లాపూర్, జూలై 12(భారత శక్తి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ పరిధిలోని ఎచ్.ఎం.టీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "మా కే నామ్ పే ఏక్ పేడ్ (అమ్మ పేరిట ఒక మొక్క)" కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పాల్గొని విద్యార్థులకు మొక్కల ప్రాముఖ్యత గురించి వివరించి, మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రావుల శేషగిరి, శేఖర్ యాదవ్, నార్లకంటి దుర్గయ్య, నల్లనాగుల కృష్ణ, చిత్తారీ, నాగదీప్ గౌడ్, అర్జున్ ముదిరాజ్, మానస్ గౌడ్, పృథ్వి, ఆర్థిక్ యాదవ్, వర్మ, ఈశ్వర్, శివ, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డు డైరెక్టర్‌గా మునికొండ రాఘవేంద్రరావు ప్రమాణ స్వీకారం

**- మునికొండ రాఘవేందర్ ను ఘనంగా సన్మానించిన నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్**



మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపల్, జూలై 12 (భారత శక్తి న్యూస్): యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన బోర్డు డైరెక్టర్‌గా నియమితులైన మునికొండ రాఘవేంద్రరావు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ నిరంజన్ దాస్ ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం రాఘవేంద్రరావును కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. యాదగిరిగుట్ట దేవస్థానం రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలలో ఒకటని, అలాంటి ప్రతిష్టాత్మక దేవస్థాన పాలకమండలిలో డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేస్ యాదవ్ మాట్లాడుతూ భక్తుల సంక్షేమం, దేవస్థాన అభివృద్ధి, పారదర్శక పరిపాలనకు మునికొండ రాఘవేంద్రరావు కృషి చేస్తారనే పూర్తి విశ్వాసం తమకు ఉందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. మాజీ కౌన్సిలర్ నిరంజన్ దాస్ మాట్లాడుతూ, సమాజ సేవలో ముందుండే మునికొండ రాఘవేంద్రరావుకు ఈ పదవి రావడం సంతోషకరమని, ఆయన సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి దేవస్థాన ప్రతిష్టను మరింత పెంచాలని కోరుకున్నారు.

## సినిమా థియేటర్లలో "ఎస్ఐఆర్" అవగాహన దృశ్యాలు తప్పక ప్రదర్శించాలి..!!

**- థియేటర్ యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు**



కడప, జూలై 12(భారత శక్తి ): ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని సినిమా థియేటర్లలో ఈ నెల 14 వ తేదీ వరకు ప్రచార దృశ్యాలు, చిత్రాలను తప్పకుండా ప్రదర్శించాలని థియేటర్ యాజమాన్యాలు, అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ ఆదేశాల మేరకు.. ఇప్పటికే జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ ద్వారా థియేటర్ యాజమాన్యాలకు అవసరమైన సూచనలు జారీ చేసామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే ఆయా మండలాల పరిధిలోని రెవెన్యూ అధికారులు కూడా సంబంధిత సినిమా థియేటర్ యాజమాన్యాలకు సూచనలు అందించాలన్నారు. ప్రతి సినిమా ప్రారంభానికి ముందు, అలాగే విరామ సమయంలో ఈ నెల 14వ తేదీ వరకు తప్పనిసరిగా ఎస్ఐఆర్ అవగాహన దృశ్యాలు నిరంతరాయంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# నిర్మల్ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా కొనసాగుతుంది

## ఇప్పటివరకు 42 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 12 (భారత శక్తి )జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ పకడ్బందీగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. ఆదివారం భైంసా పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ ఫారములు అందివ్వడం జరిగిందని అన్నారు. ఎస్ఐఆర్ ఫారముల ప్రక్రియ స్వీకరణ కూడా కొనసాగుతుందని వివరించారు. తిరిగి తీసుకున్న ఫారముల డిజిటలైజేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 42 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు వివరించారు. జిల్లా పరిధి కిందికి వచ్చే 23 మండలాల్లో 7 లక్షల 55 వేల ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టినట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో ప్రక్రియ కాస్త నెమ్మదిగా ఉందని, భైంసా పట్టణానికి సంబంధించి నిన్నటి సాయంత్రం వరకు 20 శాతం ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ పూర్తిచేసినట్లు చెప్పారు. పట్టణ ప్రాంతాలను ప్రత్యేక జోన్లుగా విభజించి, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ అధికారులు, బిఎల్ఓ, బిఎల్ఓ సూపర్వైజర్ల ద్వారా ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో భాగంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పై సమగ్రంగా అవగాహన కల్పించారు. పలువురు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ, వారి సందేహాలు నివృత్తి చేశారు. ప్రతి బిఎల్ఓ తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.

స్థానిక ప్రజా ప్రతినిధులు ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణకు సహకారం అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, భైంసా తహసిల్దార్ శశిభూషణ్, ఎంపీడీవో నీరజ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిఎల్ఓ సూపర్వైజర్లు, బిఎల్ఓ లు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కుంటాల, ముధోల్ మండలాల్లో ఎస్ఐఆర్ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 12 (భారత శక్తి )** ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదివారం కుంటాల, ముధోల్ మండలాల్లో పర్యటించారు. ముందుగా కుంటాల మండలంలోని కల్లూరు గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన డిజిటలైజేషన్ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముధోల్ మండలంలోని తరోడ గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ఆన్ లైన్ జరుగుతున్న తీరును, రికార్డుల నమోదు ప్రక్రియను స్వయంగా తనిఖీ చేశారు. ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. బిఎల్ఓ యాప్ లో వివరాలను తనిఖీ చేశారు. గడువులోగా ప్రక్రియను మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్ లు కమల్ సింగ్, శ్రీలత, తరోడా సర్పంచ్ అరిఫుద్దీన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి వరంగల్ జిల్లా వరప్రదాయిని దేవాదుల ఎత్తిపోతల పథకం

- దేవాదుల ప్రారంభం నుండి పూర్తి అయ్యే వరకు రాజకీయాలలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నా..
- నేటి నుండి నెల రోజుల వరకు పంపులు ఆగకుండా నడుస్తాయి..
- 15రోజులలో రైతులకు కాలువల ద్వారా సాగు నీరు అందిస్తాం.
- వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో రైతులు సాగు చేసుకోవాలి.
- పరిస్థితిని అర్థం చేసుకొని రైతులు సహకరించాలి.
- జిల్లా వ్యాప్తంగా రైతుల పంటలను కాపాడే ప్రయత్నం చేస్తున్నాం : స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**జనగామ(భారత శక్తి) జులై 12:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ధర్మసాగర్ రిజర్వాయర్ లోకి గోదావరి ఎత్తిపోతల పథకం ద్వారా నీటి పంపింగ్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ అధికారులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులతో కలిసి గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుతం గోదావరి నుండి ఎన్ని పంపులు నడుస్తున్నాయి, ఇంకా పంపింగ్ చేయాల్సిన మోటార్లు ఎన్ని, పంపింగ్ చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు ఏంటి అనే విషయాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పథకం ఉమ్మడి వరంగల్ జిల్లా వరప్రదాయినిగా మారిందని తెలిపారు. 2003లో ఉమ్మడి రాష్ట్రంలో నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో నేను నాటిన చిన్న మొక్క నేడు మహా వృక్షంగా ఎదిగి ఉమ్మడి వరంగల్ జిల్లాలో 6లక్షల ఎకరాలకు సాగు నీరు, త్రాగు నీరు అందిస్తోందని కొనియాడారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ప్రారంభించిన నాటి నుండి పూర్తి అయ్యే వరకు ప్రత్యక్ష రాజకీయాలలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని వెల్లడించారు. నా రాజకీయ జీవితమంలో అత్యంత సంతృప్తి కలిగించింది కూడా దేవాదుల పథకమే అని పేర్కొన్నారు. రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలే వేసుకోవాలని ఒకవేళ వారి సాగు చేయాల్సి వస్తే ఆన్ అండ్ ఆఫ్ పద్ధతి పాటించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులు అర్థం చేసుకొని రైతులు సహకరించాలని కోరారు. దేవాదుల ఎత్తిపోతల పథకం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క , నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని దేవాదుల పంపింగ్ ను నిరంతరం సమీక్షిస్తున్నారని తెలిపారు. నేటి నుండి నెల రోజుల పాటు నిరంతరాయంగా దేవాదుల లోని అన్ని ఫెజ్ ల ద్వారా పంపింగ్ జరుగుతుందని అన్నారు. ఈ నెల రోజులలో ధర్మసాగర్, స్టేషన్ ఘనపూర్, నవాబ్ పేట, అశ్వరావుపల్లి, ఛీటకోడూరు, బొమ్మకూరు రిజర్వాయర్లు నింపే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రైతులు పంట సాగు చేసుకోవడానికి 15రోజులలో కాలువల ద్వారా సాగు నీరు విడుదల చేస్తామని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పంపింగ్ ద్వారా ఉమ్మడి జిల్లాలో 3లక్షల ఎకరాలకు సాగు నీరు ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వానికి, నీటి పారుదల శాఖ అధికారులకు రైతులు సహకరించాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఈ సుధీర్, ఎస్ఈ సీతారాం, జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నీటి పారుదల శాఖ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ ముదిరాజ్ సంఘానికి రెండు లక్షల నగదు అందజేత: నీలం మధు ముదిరాజ్

**- రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నీలం మధును ఘనంగా సన్మానించిన సూర్యాపేట జిల్లా కొదాడ ముదిరాజ్ నాయకులు**


కొదాడ, జూలై 12 (భారత శక్తిన్యూస్): తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా కొదాడ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఘన సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకుడు నీలం మధు ముది రాజు, కోదాడ ముదిరాజ్ సంఘానికి రూ. 2,00,000 (రెండు లక్షలు) నగదు బహుమతి నీ అందజేయడం జరిగింది, ముందుగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కోదాడ జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు నీలం మధును ఘనంగా సన్మానించి ఆహ్వానం పలకడం జరిగింది. ముదిరాజ్ సమాజ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో విశేష గుర్తింపు పొందిన నీలం మధు సేవలను గుర్తించిన రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఈ సన్మానాన్ని అందించింది. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ, తనపై చూపిన ప్రేమాభిమానాలకు రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకత్వానికి, పెద్దలకు, సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, ముదిరాజ్ సమాజ అభివృద్ధి కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. సమాజంలోని ప్రజలందరికీ సమన్యాయం చేయడం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేసి యావత్ సమాజానికి పూర్తిగా ముదిరాజ్ సమాజాన్ని, బడుగు బలహీన వర్గాల జాతులను ముందుకు తీసుకెళ్తా అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ముదిరాజ్ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొని నీలం మధుకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మానం ముదిరాజ్ సమాజంలో విశేష చర్చనీయాంశంగా మారగా, నీలం మధుకు పలువురు నాయకులు, అభిమానులు అభినందనలు తెలిపారు.



# క్రీడలు

## 'నాతో సవ్యంగా మాట్లాడు'..

**- రిఫరీకి లియోనల్ మెస్సీ వార్నింగ్**



2026 ఫిఫా ప్రపంచకప్‌లో అర్జెంటీనా , స్విట్జర్లాండ్ మధ్య జరిగిన మ్యాచ్ కేవలం ఆటకు మాత్రమే పరిమితం కాలేదు. మైదానంలో తీవ్ర ఉద్రిక్తతకు కూడా దారితీసింది. ముఖ్యంగా అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ మ్యాచ్ రిఫరీ జోవావో పిన్హీరో మధ్య జరిగిన వాగ్వాదం ఫుట్‌బాల్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది. అదనపు సమయంలో అర్జెంటీనా విజయం సాధించినప్పటికీ, మెస్సీ ప్రదర్శించిన ఆగ్రహం ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. మ్యాచ్ మొదటి అర్ధభాగంలో స్విట్జర్లాండ్‌కు ఫ్రీ కిక్ లభించినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. అర్జెంటీనా నిర్మించిన డిఫెన్సివ్ వాల్‌లో భాగంగా ఉన్న మెస్సీని నిబంధనల ప్రకారం నిర్దేశిత దూరం వెనక్కి జరగాలని రిఫరీ పిన్హీరో సూచించారు. అయితే రిఫరీ మాట్లాడిన తీరుతో తీవ్ర ఆగ్రహానికి గురైన మెస్సీ వెంటనే స్పందించాడు. "నాతో మర్యాదగా మాట్లాడు. నన్ను అగౌరవపరచకు. నేను నీతో సరిగ్గానే మాట్లాడాను" అంటూ రిఫరీకి గట్టిగా బదులిచ్చాడు. ఈ టోర్నమెంట్‌లో తొలిసారి గోల్ చేయడంలో విఫలమైన మెస్సీ మ్యాచ్ ఆసాంతం తీవ్ర నిరాశతో కనిపించాడు. స్విస్ జట్టు పటిష్ఠమైన డిఫెన్స్‌తో మెస్సీని సమర్థంగా కట్టడి చేయడంతో అతనిలో అసహనం మరింత పెరిగింది. నిర్ణీత 90 నిమిషాల ఆట ముగిసేసరికి స్కోరు 1-1తో సమంగా నిలవడంతో ఒత్తిడి తారస్థాయికి చేరింది. ఇదే మ్యాచ్‌లో రిఫరీ పిన్హీరో తీసుకున్న మరో నిర్ణయం కూడా వివాదాస్పదమైంది. వీఏఆర్ సమీక్ష తర్వాత డైవింగ్ చేసినందుకు స్విట్జర్లాండ్ ఆటగాడు బ్రీల్ ఎంభోలోకు రెడ్ కార్డ్ చూపించి మైదానం నుంచి పంపించేశారు. దాంతో స్విస్ జట్టు 10 మందితోనే ఆడాల్సి వచ్చింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న అర్జెంటీనా అదనపు సమయంలో వేగంగా రెండు గోల్స్ చేసి విజయాన్ని అందుకుంది. పోర్చుగల్‌కు చెందిన 38 ఏళ్ల జోవావో పిన్హీరో, యూరప్‌లోని అత్యంత ప్రతిభావంతులైన రిఫరీలలో ఒకరిగా పేరుగాంచాడు.

2015లో పోర్చుగీస్ టాప్ ఫ్లైట్‌లో అరంగేట్రం చేసి, కేవలం ఏడాదిలోనే 2016లో ఫిఫా అంతర్జాతీయ బ్యాడ్జ్ సాధించాడు. యూఈఎఫ్ఏ ఛాంపియన్స్ లీగ్, యూరోపా లీగ్, 2025 యూఈఎఫ్ఏ సూపర్ కప్ వంటి ప్రతిష్ఠాత్మక టోర్నీలలో రిఫరీగా వ్యవహరించిన అనుభవంతో 2026 ప్రపంచకప్‌కు ఎంపికయ్యాడు. అయినప్పటికీ మెస్సీతో వివాదం కారణంగా పిన్హీరో ఇప్పుడు వార్తల్లో నిలిచారు.

## అర్జెంటీనా దిగ్గజ ఫుట్‌బాలర్ ఆంటోనియోరాటిన్ కన్నుమూత



అర్జెంటీనాఫుట్‌బాల్ చరిత్రలో చెరగని ముద్ర వేసిన దిగ్గజ ఆటగాడు, మాజీ కెప్టెన్ ఆంటోనియో ఉబాల్డో రాటిన్ ఆదివారం కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయస్సు 89 ఏళ్లు. ఫుట్‌బాల్‌లో ఎల్లో, రెడ్ కార్డుల వ్యవస్థ రావడానికి కారణమైన చారిత్రక ఘట్టంలో కీలకపాత్ర పోషించిన రాటిన్ మృతితో ఫుట్‌బాల్ ప్రపంచం శోకసంద్రంలో మునిగిపోయింది. ఆయన మరణంపట్ల అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు క్లాడియో టాపియా తీవ్ర సంతాపం వ్యక్తంచేశారు. రాటిన్ ఒక గొప్ప కెప్టెన్ అని, అర్జెంటీనా ఫుట్‌బాల్‌కు తిరుగులేని ఐకాన్ అని కొనియాడారు. 1966లో ఇంగ్లండ్‌లో జరిగిన ప్రపంచకప్ క్వార్టర్ ఫైనల్లో ఆతిథ్య జట్టుతో అర్జెంటీనా తలపడింది. ఆ మ్యాచ్‌లో జర్మనీకి చెందిన రెఫరీ రుడాల్ఫ్ క్రీట్‌లీన్.. అర్జెంటీనా కెప్టెన్ రాటిన్‌ను మైదానం వీడాల్సిందిగా ఆదేశించారు. అప్పట్లో ఆటగాళ్లను హెచ్చరించేందుకు కార్డుల విధానం లేదు. రెఫరీ నిర్ణయం అన్యాయమని భావించిన రాటిన్.. భాష అర్థం కాకపోవడంతో అనువాదకుడు కావాలని డిమాండ్ చేస్తూ మైదానంలోనే భీష్మించుకు కూర్చున్నాడు. అంతటితో ఆగకుండా బ్రిటన్ రాణి కోసం ప్రత్యేకంగా పరిచిన రెడ్ కార్పెట్‌పై కూర్చొని నిరసన తెలపడం అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటన ఫుట్‌బాల్ ప్రపంచంలో పెద్ద చర్చకు దారితీసింది. దీని ఫలితంగానే రెఫరీల నిర్ణయాలు ఆటగాళ్లకు స్పష్టంగా తెలియజేయడానికి ఫిఫా 1970 ప్రపంచకప్ నుంచి ఎల్లో, రెడ్ కార్డుల విధానాన్ని అధికారికంగా ప్రవేశపెట్టింది. రాటిన్ తన క్లబ్ కెరీర్ మొత్తాన్ని (1956-1970) ప్రఖ్యాత 'బోకా జూనియర్స్' క్లబ్‌కే అంకితం చేశాడు. ఆ క్లబ్ తరఫున 382 మ్యాచ్‌లు ఆడి నాలుగు లీగ్ టైటిళ్లను గెలుచుకున్నాడు. 1962, 1966 ప్రపంచకప్‌లలో దేశానికి ప్రాతినిధ్యం వహించాడు. ఆటగాడిగా రిటైర్ అయ్యాక కోచ్‌గా, రాజకీయ నాయకుడిగానూ ఆయన రాణించాడు.



## హోరాహోరీ పోరులో స్విస్‌ను చిత్తు చేసిన అర్జెంటీనా..

**సెమీస్‌కు దూసుకెళ్లిన మెస్సీ టీమ్**

ఫిఫా వరల్డ్ కప్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం హోరాహోరీగా సాగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో స్విట్జర్లాండ్‌పై అదనపు సమయంలో 3-1 తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో అట్లాంటాలో జరగనున్న సెమీ ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి ఇంగ్లండ్‌తో తలపడేందుకు అర్హత సాధించింది. కాన్సాస్ సిటీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆరంభం నుంచే అర్జెంటీనా ఆధిపత్యం ప్రదర్శించింది. ఆట 10వ నిమిషంలో కెప్టెన్ లియోనెల్ మెస్సీ అందించిన అద్భుతమైన క్రాస్‌ను అలెక్సిస్ మాక్ అలిస్టర్ హెడర్‌తో గోల్‌గా మలిచి జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. అయితే, స్విట్జర్లాండ్ అంత సులభంగా లొంగలేదు. 67వ నిమిషంలో డాన్ ఎండోయె గోల్ చేసి స్కోరును 1-1తో సమం చేశాడు. మ్యాచ్ 72వ నిమిషంలో కీలక మలుపు తిరిగింది. డైవ్ చేసినందుకు వీడియో అసిస్టెంట్ రిఫరీ (వీఏఆర్) సమీక్ష తర్వాత స్విస్ ఆటగాడు బ్రీల్ ఎంభోలోకు రెండవ ఎల్లో కార్డ్ చూపడంతో రిఫరీ అతడిని మైదానం నుంచి పంపించేశారు.

దీంతో స్విట్జర్లాండ్ 10 మంది ఆటగాళ్లతోనే పోరాడాల్సి వచ్చింది. నిర్ణీత సమయంలో మరో గోల్ నమోదు కాకపోవడంతో మ్యాచ్ అదనపు సమయానికి దారి తీసింది. అదనపు సమయంలో అర్జెంటీనా పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఆట 112వ నిమిషంలో జూలియన్ అల్వారెజ్ 25 గజాల దూరం నుంచి కొట్టిన శక్తివంతమైన షాట్ నేరుగా గోల్ పోస్టులోకి దూసుకెళ్లడంతో అర్జెంటీనా 2-1 ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత ఇంజ్యూరీ టైమ్‌లో లౌటారో మార్టినెజ్ మరో గోల్ చేసి 3-1తో అర్జెంటీనా విజయాన్ని ఖాయం చేశాడు. ఈ ఓటమితో 1954 తర్వాత తమ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన స్విట్జర్లాండ్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ వరల్డ్ కప్‌లో అర్జెంటీనా ప్రయాణం అంత సులభంగా సాగలేదు. రౌండ్ ఆఫ్ 16లో కేప్ వెర్డేపై, ఆ తర్వాత ఈజిప్టుపై కూడా కఠిన పోరాటంతోనే నెగ్గింది. మరోవైపు నార్వేను అదనపు సమయంలో ఓడించి ఇంగ్లండ్ సెమీస్‌కు చేరుకుంది. దీంతో జులై 15న అర్జెంటీనా, ఇంగ్లండ్ మధ్య జరగనున్న సెమీ ఫైనల్ పోరుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మరో సెమీ ఫైనల్‌లో స్పెయిన్, ఫ్రాన్స్ జట్లు తలపడనున్నాయి.

## నయా క్వీన్ నొస్కోవా

**- లిండాదే వింబుల్డన్ ట్రోఫీ.. ఫైనల్లో ముకోవాపై గెలుపు**



**లండన్:** మహిళల టెన్నిస్ కొత్త ధ్రువతార ఉదయించింది. వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ చాంపియన్‌షిప్‌లో సరికొత్త విజేత వచ్చింది. చెక్ రిపబ్లిక్‌కు చెందిన 21 ఏండ్ల టెన్నిస్ స్టార్ లిండా నొస్కోవా గ్రాస్ కోర్ట్ చాంపియన్‌గా అవతరించింది. ఆల్ ఇంగ్లండ్ క్లబ్‌లో శనివారం రాత్రి హోరాహోరీగా జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో తొమ్మిదో సీడ్ నొస్కోవా 6-2, 5-7, 6-3 తేడాతో తన దేశానికే చెందిన కరోలినా ముకోవాపై అద్భుత విజయం సాధించి కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్‌ను కైవసం చేసుకుంది. మార్కెటా వొండ్రూసోవా (2023), బార్బోరా క్రెజికోవా (2024) తర్వాత గత నాలుగేళ్లలో వింబుల్డన్ గెలిచిన మూడో చెక్ రిపబ్లిక్ ప్లేయర్‌గా నొస్కోవా నిలిచింది. అలాగే పెట్రా క్విటోవా తర్వాత ఈ టైటిల్ గెలిచిన పిన్న వయస్కురాలిగానూ రికార్డు సృష్టించింది. ఇద్దరు చెక్ అమ్మాయిల మధ్య తుదిపోరు మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. ఆట ప్రారంభం నుంచే నొస్కోవా శక్తిమంతమైన బేస్‌లైన్ షాట్లతో చెలరేగింది. పదో సీడ్ ముకోవా చేసిన తప్పిదాలను అనుకూలంగా మార్చుకుంటూ తొలి సెట్‌ను సులువుగా గెలిచింది. రెండో సెట్‌లో 5-2తో నిలిచి ఈజీగా మ్యాచ్ నెగ్గేలా కనిపించింది. ఈ దశలో నొస్కోవాకు ఐదు చాంపియన్‌షిప్ పాయింట్లు లభించినప్పటికీ.. ముకోవా అసాధారణ పోరాట పటిమను కనబరిచింది. ఒత్తిడిని అధిగమించి వరుసగా ఐదు గేమ్స్ గెలిచి మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో సెట్‌కు చేర్చింది. అయితే, చివరి సెట్‌లో నొస్కోవా మళ్లీ తన లయను అందుకుంది. ముకోవా అలసటను అనుకూలంగా మార్చుకుంటూ ప్రారంభంలోనే ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేసి 3-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత ముకోవాకు పుంజుకునే అవకాశం ఇవ్వకుండా తన సర్వీసులను కాపాడుకుంటూ సెట్‌తో పాటు ట్రోఫీ కైవసం చేసుకుంది. రెండున్నర గంటల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో పది ఏస్‌లు, 44 విన్నర్లు కొట్టిన నొస్కోవా నాలుగు బ్రేక్ పాయింట్లు సాధించింది. 6 ఏస్‌లకే పరిమితం అయిన ముకోవా 35 విన్నర్లు, రెండు బ్రేక్ పాయింట్లకే పరిమితం అయింది.

## టీమిండియా ఘోర పరాజయం

**ఐదో టీ20లోనూ ఇంగ్లండ్ ఘనవిజయం!**

**- 56 పరుగుల తేడాతో ఇంగ్లిష్ జట్టు గెలుపు**

**- భారత్‌పై 0-4తో సిరీస్ క్లీన్‌స్వీప్**



**ఇంగ్లాండ్ ,జూలై 12:** ఇంగ్లండ్ పర్యటనలో భారత క్రికెట్ జట్టుకు ఘోర అవమానం ఎదురైంది. శనివారం ఇక్కడ జరిగిన ఐదో మరియు చివరి టీ20 మ్యాచ్‌లోనూ శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని టీమిండియా 56 పరుగుల తేడాతో ఇంగ్లండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసింది. మొదటి మ్యాచ్ వర్షార్పణం కాగా, ఆ తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్‌లు ఓడిపోయిన భారత్ ఐదు మ్యాచ్‌ల ఈ టీ20 సిరీస్‌ను 0-4తో పూర్తిగా ఇంగ్లండ్‌కు సమర్పించుకుంది.

### బట్లర్ విధ్వంసం.. భారత్ ముందు భారీ లక్ష్యం

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ ముందుగా బౌలింగ్ ఎంచుకోగా, ఇంగ్లండ్ బ్యాటర్లు భారత బౌలర్లను చీల్చిచెండాడారు. ఇంగ్లండ్ ఓపెనర్ జోస్ బట్లర్ కేవలం 64 బంతుల్లో 131 పరుగులతో ఆకాశమే హద్దుగా చెలరేగి శతకాన్ని నమోదు చేశాడు. అతనికి తోడుగా కెప్టెన్ హ్యారీ బ్రూక్ 45 బంతుల్లో 95 పరుగులతో అజేయంగా నిలిచాడు. వీరిద్దరి రికార్డు భాగస్వామ్యంతో ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 257 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారత క్రికెట్ చరిత్రలోనే టీ20ల్లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు సమర్పించుకోవడం ఇదే తొలిసారి. భారత బౌలర్లలో శివమ్ దూబేకు 2 వికెట్లు దక్కాయి.

### పోరాడిన ఇషాన్, తిలక్ వర్మ

258 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టుకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (3) త్వరగానే అవుట్ కాగా, ఇషాన్ కిషన్ (35 బంతుల్లో 56), తిలక్ వర్మ (25 బంతుల్లో 53) అర్ధశతకాలతో ఒంటరి పోరాటం చేశారు. అయితే, భారీ రన్‌రేట్ ఒత్తిడిలో మిగిలిన బ్యాటర్లు చేతులెత్తేయడంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 201 పరుగులకే పరిమితమైంది. ఇంగ్లండ్ బౌలర్లలో సామ్ కర్రన్ 3 వికెట్లు, ఆదిల్ రషీద్ 2 వికెట్లు తీసి భారత పతనాన్ని శాసించారు. ఈ ఘోర పరాభవంతో సిరీస్‌ను ముగించిన భారత్, జూలై 14 నుంచి ప్రారంభం కానున్న వన్డే సిరీస్‌లోనైనా పుంజుకోవాలని చూస్తోంది.

## అన్ని విభాగాల్లోనూ భారత్‌ను ఇంగ్లాండ్ చిత్తు చేసింది

**- దినేష్ కార్తీక్ సంచలన వ్యాఖ్యలు!**



ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న భారత టీ20 జట్టుకు ఎదురైన ఘోర పరాభవంపై మాజీ క్రికెటర్లు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఐదో టీ20లోనూ 56 పరుగుల తేడాతో ఓడిపోయిన భారత్.. 0-4తో సిరీస్‌ను ఇంగ్లాండ్‌కు సమర్పించుకుంది. ఈ ఘోర పరాజయంపై భారత మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ దినేష్ కార్తీక్ స్పందిస్తూ.. ప్రస్తుత టీ20 ప్రపంచ ఛాంపియన్ అయిన భారత్‌ను, ఇంగ్లాండ్ జట్టు ఆటలోని ప్రతి విభాగంలోనూ పూర్తిగా ఆధిపత్యం ప్రదర్శించి ఓడించిందని విమర్శించాడు. 'స్కై స్పోర్ట్స్ క్రికెట్ టాక్ షో'లో దినేష్ కార్తీక్ మాట్లాడుతూ.. "ఈ సిరీస్‌లోకి అడుగుపెట్టే ముందే భారత జట్టు మానసికంగా కాస్త బలహీనమైన స్థితిలో ఉంది. అయితే ప్రపంచ ఛాంపియన్లయిన భారత్‌పై ఇంగ్లాండ్ ప్రదర్శించిన తీరు అమోఘం. ఆటలోని ప్రతి విభాగంలోనూ వారు టీమిండియాను పూర్తిగా వెనక్కి నెట్టారు. దీన్ని బట్టి చూస్తే వారు ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానానికి ఎంత అర్హులో అర్థమవుతోంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో ఇంగ్లాండ్ చూపించిన దూకుడు నన్ను ఎంతగానో ఆకట్టుకుంది" అని కొనియాడాడు. మరోవైపు ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ సైతం తమ జట్టు ప్రదర్శనను ప్రశంసించాడు. న్యూజిలాండ్ చేతిలో టెస్ట్ సిరీస్ ఓడిపోయిన ఒత్తిడిని హ్యారీ బ్రూక్ (కెప్టెన్), బ్రెండన్ మెకల్లమ్ (కోచ్) ద్వయం టీ20 ఫార్మాట్‌కు అస్సలు తీసుకురాలేదని చెప్పాడు. "ఎంతో ప్రతిభావంతమైన భారత జట్టును ఇంగ్లాండ్ క్లీన్ స్వీప్ చేసిన విధానం అద్భుతం. ఇప్పుడు ఇంగ్లాండ్ ప్రపంచ నంబర్ వన్ జట్టుగా నిలిచింది. ఇకపై అందరి దృష్టి ఇంగ్లాండ్‌ను ఓడించడం పైనే ఉంటుంది. కాబట్టి వారు ఈ ఫేవరెట్ ట్యాగ్‌ను ఎంజాయ్ చేయాలి" అని మోర్గాన్ పేర్కొన్నాడు.

### మిడిల్ ఓవర్లలో వికెట్లు తీసే బౌలర్లు కరువయ్యారు: దీప్ దాస్‌గుప్తా

భారత మాజీ వికెట్ కీపర్ దీప్ దాస్‌గుప్తా బీబీసీ రేడియో షోలో మాట్లాడుతూ.. భారత సెలెక్టర్లు తక్షణమే తప్పులను సరిదిద్దుకోవాలని సూచించాడు. "ఈ సిరీస్ ఓటమి ప్రయాణాన్ని సెలెక్టర్లు ఒక గుణపాఠంగా తీసుకోవాలి. మనకు పవర్‌ప్లేలో జస్‌ప్రీత్ బుమ్రా రూపంలో వికెట్లు తీసే ఆప్షన్ ఉంది, కానీ మిడిల్ ఓవర్లలో వికెట్లు తీసే బౌలర్లను మనం వెతకాల్సి ఉంది.

అలాగే ఈ సిరీస్‌లో భారత ఫీల్డింగ్ ప్రమాణాలు అత్యంత దారుణంగా ఉన్నాయి. క్యాచ్‌లు వదిలేయడంతో పాటు అవుట్‌ఫీల్డ్‌లోనూ తీవ్రంగా నిరాశపరిచారు" అని మండిపడ్డాడు. వచ్చే ఏడాది 50 ఓవర్ల వన్డే ప్రపంచకప్ ఉన్నందున భారత్ బహుశా ఆ ఫార్మాట్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి ఉండవచ్చని దీప్ అభిప్రాయపడ్డాడు. అయితే సెలెక్టర్లు కేవలం రాబోయే టోర్నీలనే కాకుండా, 2028 టీ20 ప్రపంచకప్, ఒలింపిక్ క్రీడలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక ప్రణాళికలు రచించాలని, యువ ఆటగాళ్లకు అంతర్జాతీయ పరిస్థితులపై మరింత ఎక్స్‌పోజర్ ఇవ్వాలని సూచించాడు. వ్యూహాత్మకంగా ఈ సిరీస్‌లో ఇంగ్లాండ్ పూర్తి ఆధిక్యం కనబరిచిందని, భారత్ వేసిన కొన్ని ప్లాన్స్ తనకు అస్సలు నచ్చలేదని దీప్ దాస్‌గుప్తా ముగించాడు.

# దిగ్గజ గాయని ఎస్. జానకి కన్నుమూత

## భారతీయ సంగీత యవనికపై అస్తమించిన గాన కోకిల



**హైదరాబాద్, జూలై 12, 2026 (భారత శక్తి):** భారతీయ సినీ సంగీత సామ్రాజ్యంలో చెరిగిపోని ముద్ర వేసిన గాన గంధర్వి, లెజెండరీ ప్లేబ్యాక్ సింగర్ ఎస్. జానకి గారు మరణించారు. ఆమె మృతి పట్ల తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆరు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానంలో కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకున్న జానకమ్మ మరణం, సంగీత ప్రపంచానికి తీరని లోటని ఆయన పేర్కొన్నారు.

### గాన సుధాకరి... ఇక లేరు

తెలుగుతో పాటు పలు భారతీయ భాషల్లో తన మధుర గాత్రంతో శ్రోతలను మంత్రముగ్ధులను చేసిన ఎస్. జానకి గారి శకం ముగిసింది. ఆమె ఆలపించిన ప్రతి పాట ఒక అనుభూతిగా, ప్రతి స్వరమూ ఒక కళాఖండంగా మిగిలిపోతాయి.

### గవర్నర్ సంతాపం

ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ, జానకి గారిని భారతీయ సంగీత రంగానికి దొరికిన అపురూపమైన రత్నంగా అభివర్ణించారు. "జానకి గారి మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు. ఆరు దశాబ్దాలకు పైగా తన అసాధారణ గాత్రంతో భారతీయ సంగీత ప్రపంచాన్ని సుసంపన్నం చేశారు. ఆమె లేకపోయినా, ఆమె పాడిన అద్భుతమైన గీతాలు తరతరాల సంగీతాభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయి," అని గవర్నర్ తన సందేశంలో పేర్కొన్నారు.

### సంగీత ప్రపంచంలో చెరగని ముద్ర

జానకి గారు తన గాత్రంతో ఎన్నో భావోద్వేగాలను పండించారు. కష్టసుఖాలను, భక్తిని, విరహాన్ని, ఉల్లాసాన్ని తన స్వరంతో శ్రోతలకు అందించిన తీరు అనితరసాధ్యం. ఆమె చేసిన సేవలు భారతీయ కళా రంగంలో చిరస్మరణీయమని, ఆమె భౌతికంగా మన మధ్య లేకపోయినా, సంగీతం ఉన్నంత కాలం ఆమె పేరు నిలిచి ఉంటుందని గవర్నర్ కొనియాడారు.ఎస్. జానకి గారి కుటుంబ సభ్యులకు మరియు ఆమెను ప్రాణప్రదంగా ప్రేమించే లక్షలాది మంది అభిమానులకు గవర్నర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## స్నేహితుడి వద్ద వెయ్యి అప్పు తీసుకున్న వ్యక్తి.. 35 ఏళ్ల తర్వాత వడ్డీతో సహా తిరిగి చెల్లింపు






తిరువనంతపురం: ఒక వ్యక్తి తన స్నేహితుడి వద్ద రూ.1,000 అప్పుగా తీసుకున్నాడు. ఆ తర్వాత వారిద్దరి మధ్య ఎలాంటి సంప్రదింపులు లేకపోవడంతో ఆ డబ్బు తిరిగి ఇవ్వలేకపోయాడు. 35 ఏళ్ల తర్వాత స్నేహితుడి అడ్రస్ తెలుసుకుని అతడి ఇంటికి వెళ్లి వడ్డీతో సహా తిరిగి చెల్లించాడు. (ఖవతీఝశ్రీఝ మీఖఅ =వ్బతీఅం వీశీఅవఎ) కేరళకు చెందిన ఇస్మాయిల్ 1991లో సౌదీ అరేబియాలోని అబ్కైక్‌లో పని చేశాడు. లచ్చన్నతో పాటు మరో ముగ్గురితో కలిసి అతడు నివసించాడు. సుమారు ఐదేళ్లు వారంతా కలిసి ఉన్నారు.కాగా, సహోద్యోగి, స్నేహితుడైన లచ్చన్న నుంచి ఇస్మాయిల్ 120 సౌదీ రియాల్స్ (నాడు రూ.1,000 విలువ) అప్పుగా తీసుకున్నాడు. తనకు వీలైనప్పుడు ఆ డబ్బు తిరిగి చెల్లిస్తానని అతడు మాట ఇచ్చాడు. ఆ తర్వాత కొంత కాలానికి లచ్చన్న భారత్‌కు తిరిగి వచ్చాడు. అప్పట్లో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా అందుబాటులో లేకపోవడంతో వారిద్దరి మధ్య సంబంధం తెగిపోయింది. కొంత కాలానికి ఇస్మాయిల్ కూడా కేరళకు తిరిగి చేరుకున్నాడు.మరోవైపు లచ్చన్న నుంచి ఇస్మాయిల్ తీసుకున్న వెయ్యి పెద్ద మొత్తం కానప్పటికీ ఇచ్చిన మాట మేరకు తిరిగి ఇవ్వాలని ఆయన నిర్ణయించుకున్నాడు. అయితే లచ్చన్న వివరాలు తెలియకపోవడంతో వెంటనే సాధ్యం కాలేదు. తెలంగాణలోని జగిత్యాల జిల్లా ధర్మపురికి లచ్చన్న చెందినవాడన్న విషయం మాత్రమే ఇస్మాయిల్‌కు గుర్తుంది. దీంతో ధర్మపురి గురించి ఆన్‌లైన్‌లో సమాచారం తెలుసుకున్నాడు. ఆ ఊరికి చేరుకున్న తర్వాత లచ్చన్న గురించి స్థానికులను ఆరా తీశాడు.చివరకు జూలై 9న ఇస్మాయిల్ అన్వేషణ ఫలించింది. లచ్చన్న ఇంటి అడ్రస్ తెలుసుకుని అక్కడకు వెళ్లాడు. లచ్చన్న గల్ఫ్ దేశంలో పనిచేస్తున్నట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్నాడు. వారి మొబైల్ ఫోన్ నుంచి వాట్సాప్ కాల్‌లో తన పాత స్నేహితుడితో ఇస్మాయిల్ మాట్లాడాడు. అంతేగాక 35 ఏళ్ల కిందట తీసుకున్న రూ.1000కి వడ్డీతో కలిపి మొత్తం రూ.25,000 లచ్చన్న కుటుంబానికి అందజేశాడు.అయితే ఇస్మాయిల్ చాలా నిజాయితీపరుడని, మంచి మనసున్న మనిషని లచ్చన్న కొనియాడాడు. 35 ఏళ్ల కిందట తన నుంచి అప్పుగా తీసుకున్న సుమారు వెయ్యికి వడ్డీ కలిపి రూ.25,000 తిరిగి ఇవ్వడం పట్ల ఆశ్చర్యపోయినట్లు చెప్పాడు. ఇన్ని ఏళ్ల తర్వాత కూడా మాట నిలబెట్టుకున్నందుకు ఇస్మాయిల్‌కు కృతజ్ఞతలు తెలియజేశాడు. తమ మధ్య ఉన్న స్నేహ బంధానికి ఇది నిదర్శమని లచ్చన్న ప్రశంసించాడు.

## అమర్‌నాథ్ యాత్రికుల బస్సు బోల్తా.. 16 మందికి గాయాలు



అమర్‌నాథ్ యాత్రికుల తో వెళ్తున్న బస్సు బోల్తా పడటంతో 16 మంది గాయాలపాలయ్యారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటన హిమాచల్ ప్రదేశ్ లోని కాంగ్రా జిల్లా (ఖుఅస్త్రతీఖ ఎఅర్‌తీఅవ్) లో చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 57 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.ూఎఎఅసవత్ం ఉ ణఅయిఖర్‌వతీం జమ్మూ నుంచి డెహ్రాడూన్‌కు వెళ్లేందుకు యాత్రికులు ఈ ప్రైవేట్ బస్సును అద్దెకు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు రోడ్డు పక్కన ఉన్న సర్వీస్ రోడ్డుపై బోల్తా పడినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు.

## బాటిల్‌లోని నీరు తాగిన మహిళ.. అది యాసిడ్ కావడంతో ఆసుపత్రిపాలు



లక్నో: ఒక మహిళ ఆభరణాల కొనుగోలు కోసం జ్యుయలరీ షాపునకు వెళ్లింది. ఆమె వాటర్ కావాలని అడగటంతో సమీపంలోని షాపు నుంచి వాటర్ బాటిల్ తెప్పించారు. ఆ బాటిల్‌లోని నీరు తాగిన ఆ మహిళ అది యాసిడ్ అని తెలుసుకుని షాక్ అయ్యింది. ఆమె అస్వస్థత చెందడంతో ఆసుపత్రిపాలైంది. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్‌లో ఈ సంఘటన జరిగింది. జూలై 10న సాయంత్రం వేళ ఒక మహిళ అర్జున్ నగర్ ప్రాంతంలోని ఒక జ్యుయలరీ షాపునకు వెళ్లింది. దాహం వేయడంతో మంచినీరు అడిగింది.కాగా, జ్యుయలరీ షాపు సిబ్బంది సమీపంలోని ఒక షాపులో వాటర్ బాటిల్ కొనుగోలు చేశారు. ఆ షాపు యజమాని ఫ్రిజ్ నుంచి వాటర్ బాటిల్ తీసి సిబ్బందికి ఇచ్చాడు. ఆ బాటిల్ అందుకున్న ఆ మహిళ మూత తెరిచి ఒక గుక్క తాగింది. ఆ వెంటనే బాధతో ఆమె అల్లాడిపోయింది. బాటిల్‌లో ఉన్నది యాసిడ్ అని గ్రహించి షాక్ అయ్యింది. వెంటనే బయటకు పరుగెత్తి ఉమ్మేందుకు ప్రయత్నించింది. ఆ మహిళ ఆరోగ్యం క్షీణించడంతో తొలుత స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు వాటర్ బాటిల్ అమ్మిన షాప్ యజమానిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. ఆ వాటర్ బాటిల్ మూత సీల్ వేసి ఉన్నదని, ఫ్రిజ్ నుంచి దానిని తీసి అలాగే ఇచ్చినట్లు ఓనర్ చెప్పాడు. అయితే ఆ షాపు నుంచి కొన్ని యాసిడ్ బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జ్యుయలరీ షాపులోని సీసీటీవీలో రికార్డైన ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## మహిళ ఇంట్లోకి చొరబడిన డెలివరీ వ్యక్తి.. ప్రైవేట్ పార్ట్ చూపించడంతో అరెస్ట్



బెంగళూరు: ఒక డెలివరీ ఏజెంట్ మహిళ ఇంట్లోకి బలవంతంగా చొరబడ్డాడు. అర్జెంట్ అంటూ బాత్‌రూమ్‌లోకి వెళ్లాడు. బయటకు వచ్చిన అతడు తన ప్రైవేట్ పార్ట్‌ను ఆ మహిళకు చూపించాడు. బాధిత మహిళ దీనిని రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి వాపోయింది. ఈ నేపథ్యలో ఆ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. (ణవశ్రీఅజవతీఎ ఝఖఅ టశ్రీఖంప్త్రవం ఫ ఔశీఝఖఅ) కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. శనివారం సాయంతరం మారతహళ్లి ప్రాంతంలోని ఒక అపార్ట్‌మెంట్‌కు ఆర్డర్ డెలివరీ కోసం ఫ్లిప్‌కార్ట్ డెలివరీ ఎగ్జిక్యూటివ్ వెళ్లాడు. తనకు అర్జెంట్ అంటూ ఒక మహిళ ఇంట్లోకి చొరబడ్డాడు. బాత్‌రూమ్ వినియోగించుకుని బయటకు వచ్చిన అతడు తన ప్రైవేట్ పార్ట్‌ను ఆమెకు చూపించాడు. ఆ మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆమె ప్రతిఘటించడంతో అక్కడి నుంచి పారిపోయాడు. కాగా, ఆ మహిళ ఈ సంఘటనను రికార్డ్ చేసింది. ఈ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి తన ఆవేదన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఇది పోలీసుల దృష్టికి వెళ్లింది. బాధిత మహిళతో పోలీసులు మాట్లాడి ఫిర్యాదు తీసుకున్నారు. ఫ్లిప్‌కార్ట్ డెలివరీ ఎగ్జిక్యూటివ్‌ను 22 ఏళ్ల విజయ్ మల్లికార్జున్ కామత్‌గా గుర్తించారు. ఆదివారం అతడ్ని అరెస్ట్ చేశారు. నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మరోవైపు ఈ సంఘటనపై ఫ్లిప్‌కార్ట్ స్పందించింది. దీని పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఆ డెలివరీ ఏజెంట్‌ను తొలగించినట్లు పేర్కొంది.

## చేతబడి చేసి వేధించినట్లు కోడలు ఆరోపణ.. శివసేన (యూబీటీ) నేత, ఆయన కుమారుడిపై కేసు



ముంబై: తనపై చేతబడి చేశారని, శారీరకంగ, మానసికంగా వేధించడంతోపాటు బలవంతంగా ఆవు మూత్రం తాగించినట్లు ఒక మహిళ ఆరోపించింది. పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ, ఆయన కుమారుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మహారాష్ట్రలోని థానేలో ఈ సంఘటన జరిగింది. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) నేత, మాజీ ఎంపీ వినాయక్ రౌత్, కోడలు గిరిజ పలు ఆరోపణలు చేశారు. మామ, భర్త తనను శారీరకంగా, మానసికంగా హింసించారని, తనతో బలవంతంగా గోమూత్రం తాగించారని ఆమె ఆరోపించింది. అంతేగాక తనపై చేతబడి చేశారని, ఫిరోజ్ బాబా, ఖాజీ బాబా అనే ఇద్దరు క్షుద్ర మాంత్రికులతో క్షుద్ర పూజలు చేయించారని, దీని కోసం తన తల నుంచి వెంట్రుకలను వారు పీకారని పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది. కాగా, శివసేన (యూబీటీ) నేత, మాజీ ఎంపీ వినాయక్ రౌత్ కోడలు గిరిజ ఫిర్యాదుపై పోలీసులు స్పందించారు. ఆ నేతతో పాటు భర్త అయిన ఆయన కుమారుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు.

## వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున అరెస్టు.. గుంటూరులో అదుపులోకి తీసుకున్న తెలంగాణ పోలీసులు!



వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరులోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ పోలీసులం అని కుటుంబసభ్యులకు చెప్పారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే నాగార్జున యాదవ్‌ను పోలీసులు తీసుకెళ్లారు. దీనిపై అడగ్గా.. నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇస్తామని పోలీసులు తెలిపారు. కాగా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే నాగార్జున యాదవ్‌ను అరెస్టు చేశారని కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టారు.ఇటీవల ఓ లైవ్ డిబేట్‌లో నాగార్జున యాదవ్ సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి ఒక జొమాటో డెలివరీ బాయ్ అని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక ప్రభుత్వ జీవో చదవడం కూడా రాదని.. కనీసం ఎమ్మెల్యేగా కూడా పనికిరాడని విమర్శించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే నాగార్జున యాదవ్‌ను అరెస్టు చేసి ఉంటారని తెలుస్తోంది.

## ప్రాజెక్టులపై చిత్తశుద్ధి ఉంటే చర్చకు సిద్ధమా ? మంత్రి ఉత్తమ్‌కు జగదీష్ రెడ్డి సవాల్



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు పై ముఖ్యమంత్రి, మంత్రులు అవగాహన లేకుండా మూర్ఖంగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కన్నెపల్లి పంపు హౌస్ నుంచి నీళ్లు వదిలితే రాష్ట్రాన్ని కరువు బారి నుంచి కాపాడుకోవచ్చని హితవు పలికారు.ప్రాజెక్టులపై, రైతులపై చిత్తశుద్ధి ఉంటే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. గంధమళ్ళ, బస్వాపూర్ నుంచి మొదలుపెట్టి కొండపోచమ్మ, మల్లన్న సాగర్, అప్పర్ మానేర్, మిడ్ మానేర్, అన్నపూర్ణ, రంగనాయక్ సాగర్, సుందిళ్ల, ఎస్సారెస్పీ, అన్నారం బ్యారేజీ నీళ్లు మొత్తం తీసుకుపోయి గోదావరిలో ఒక్కదగ్గర పోసినా కూడా భద్రాచలానికి ఏమీ కాదని పేర్కొన్నారు. నీటిని స్టోరేజీ చేస్తే భద్రాచలం మునిగిపోతుందని చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాదనలను తిప్పికొట్టారు. ఇప్పటికైనా జ్ఞానం తెచ్చుకొని వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్ ప్రారంభించాలని సూచించారు. సూపర్ ఎల్ నినో ప్రభావంతో రానున్న రెండు సంవత్సరాల వరకు తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఎదురయ్యే అవకాశముండడంతో రిటైర్డ్ ఇంజనీర్లు కన్నెపల్లి పంపు హౌజ్ నుంచి నీళ్లు విడుదల చేయవచ్చని సలహాలిస్తే వారిని జైలులో వేస్తానని అనడం శోచనీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని అనడానికి షాబాద్ ఘటనే నిదర్శనమని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఇలాంటి సీరియల్ క్రైమ్స్ కనిపించలేదని వెల్లడించారు. నేరం చేయాలంటేనే వణుకు పుట్టేలా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూ ఆక్రమణల మీదే శ్రద్ధ పెడుతూ మిగతా విషయాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.

## కానిస్టేబుల్ పట్టుకున్నది షాబాద్ నిందితుడినేనా.. ప్రత్యక్ష సాక్షి ఏమన్నాడంటే..



రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో జరిగిన ఆరు హత్యల కేసు నిందితుడు రాజ్‌కుమార్ పోలీసుల అదుపులో ఉన్నాడన్న ప్రచారాన్ని చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ ఖండించారని తెలిసిందే. నిందితుడు మా అదుపులో ఉన్నాడన్న ప్రచారం వాస్తవం కాదని స్పష్టం చేశారు. నిందితుడు చేగూరు రైల్వే ట్రాక్ దాటి అటవీప్రాంతంలోకి వెళ్లినట్లుగా అనుమానిస్తున్నామని డీసీపీ తెలిపారు. రాజ్‌కుమార్ శుక్రవారం రాత్రి 11 .47 గంటలకు తన మొబైల్ స్విచ్ఛాఫ్ చేశాడని పేర్కొన్నారు. రాజ్‌కుమార్ కోసం 8 బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు.ఇదిలా ఉంటే తిమ్మాపూర్ సమీపంలో నిందితుడు రాజ్‌కుమార్ (అనుమానంతో)ను కానిస్టేబుల్ పట్టుకున్నాడని చెప్పుకొచ్చాడు. ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ.. ఆయన నడుచుకుంటూ వచ్చి జామకాయ చేతులో పట్టుకుని ఈ చెట్టు దగ్గర నిలబడ్డడు. ఆయన ఒక్కడే ఉన్నడు.. వెంబడి ఎలాంటి వాహనాలు కూడా లేవు. అన్నా టిఫిన్ ఎక్కడుంటది అంటే తిమ్మాపూర్‌లో ఉంటదని చెప్పిన. వేరే బండి ఆపి ఆ బండి మీద వెళ్తున్నడు. అప్పుడే కానిస్టేబుల్ చూడగానే అతడు బండి ఆపి దానిపై నుంచి దూకి ఉరికిండు. కానిస్టేబుల్ అతన్ని వెంబడించి పట్టుకుని వెళ్లిండు. మరి అతడేనా..కాదా..? అనేది తెల్వదన్నాడు. ఇంతకీ మరి పోలీసులు పట్టుకున్నది నిందితుడైన రాజ్‌కుమార్‌నే అయి ఉంటుందా..? లేదా..? అనేది క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు ఆరు హత్యలు జరిగిన 36 గంటలు దాటినా నిందితుడి ఆచూకీని కనిపెట్టకపోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. మరోవైపు ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పిన రాజ్‌కుమార్ ఎక్కడకు వెళ్లాడనేది ఇప్పుడు పెద్ద చిక్కు ప్రశ్నగా మిగిలిపోయింది. నిందితుడి కారు తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో దొరకగా.. మొబైల్ లొకేషన్ కూడా అక్కడే అగిపోయింది. కారును రైల్వే స్టేషన్ సమీపంలో వదిలేసిన రాజ్‌కుమార్ కొత్తూరు మండలం తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ లోపలికి వెళ్లినట్లు గుర్తించారు. దీంతో రాజ్‌కుమార్ నందిగామలో రైలు ఎక్కాడా.. ఎక్కడితే ట్రైన్ ఎక్కడ దిగాడనేది ఇప్పుడు ప్రశ్నంగా మారింది. కాగా రాజ్‌కుమార్ ఆచూకీని తెలిపితే రెండు లక్షల రూపాయల రివార్డు ఇస్తామని పోలీసులు ప్రకటించారు.

## సీడ్స్, ఫెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్ వెల్ఫేర్ అసోసియేషన్ టేకులపల్లి నూతన కమిటీ ఎన్నిక




టేకులపల్లి, జూలై 11: సీడ్స్, ఫెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్ వెల్ఫేర్ అసోసియేషన్ టేకులపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఖమ్మం జిల్లా టేకులపల్లి మండలంలోని చుక్కలబోడు రైతు వేదికలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. టేకులపల్లి మండలం నూతన కమిటీ అధ్యక్షులుగా నాగినేని రాఘవ, కార్యదర్శిగా భూక్యా లవ కుమార్ , కొందరు సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నల్ల సోమసుందర్ మాట్లాడుతూ.. సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని నూతన కమిటీకి సూచించారు. ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ వ్యాపారుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం, సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేయడం, సంఘాన్ని మరింత బలోపేతం చేయడం నూతన కమిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఇక నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. సభ్యులందరినీ కలుపుకొని సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తామని హామీ ఇచ్చారు.



# నవజాత శిశువుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

వర్షాకాలం వచ్చిందంటే చ్లాలు పిల్లలు పదే పదే అనారోగ్యానికి గురి అవుతుంటారు. అందుకే ఈ వర్షాకాలంలో తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు. వర్షాకాలంలో నవజాత శిశువుల విషయంలో తల్లిదండ్రులు చాలా భయపడిపోతుంటారు. ఎందుకంటే ఈ సమయంలో వారు పదే పదే అనారోగ్యానికి గురి అవుతారు. అందుకే వారి విషయంలో తప్పకుండా ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని చెబుతుంటారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా ఇంటి శుభ్రత, ఆహారం, నిద్ర విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలంట. వర్షాకాలంలో అప్పుడే పుట్టిన పిల్లలకు తప్పకుండా ప్రతి రెండు లేదా మూడు గంటలకు ఒకసారి పాలు ఇవ్వాలంట. అంతే కాకుండా వారికి పాలు సరిపోయాయో లేదో కూడా చూడాలంట. ఎందుకంటే కొన్ని సార్లు పిల్లలు పాలు తాగిన తర్వాత కూడా వేళ్లు చప్పరించడం వంటి పనులు చేస్తుంటారు. ఇది వారి ఆకలికి సంకేతం కావచ్చు. అందువలన వారికి సరిపడ పాలు పట్టాలి. దాదాపు 24 గంటల్లో ఎనిమిది నుంచి 12 సార్లు పాలు పట్టాలంట. ఇక చాలా మందిలో వర్షాకాలంలో శిశువుకు ఎన్నిసార్లు స్నానం చేయించాలి. రోజుకు రెండు సార్లు స్నానం చేయించడం మంచిదేనా ? కాదా అనే అనుమానం ఉంటుంది. అయితే అప్పుడే పుట్టిన చిన్న పిల్లలకు వారానికి కనీసం మూడుసార్లు స్నానం చేయించాలంట.ముఖ్యంగా బొడ్డు తాడు తెగిపోయే వరకు, టబ్‌లో స్నానం చేయడానికి బదులుగా స్పాంజ్ బాత్ ఇవ్వడం చాలా మంచిదంట. తేమతో కూడిన వాతావరణం వలన కొన్ని సార్లు పిల్లల నిద్రకు ఆటంకం కలిగిస్తాయి. అందువలన ప్రతి తల్లి ఈ విషయంలో చాలా జాగ్రత్త తీసుకోవాలంట. క్రమం తప్పకుండా మీ బిడ్డ నిద్రపోయేందుకు వెచ్చటి వాతావరణం సృష్టించాలి. మెత్తటి వెచ్చటి వస్త్రాల్లో పడుకోబెట్టాలి.


# ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నారా.?



యాంత్రిక జీవనంలో మనుషులు ఒత్తిడికి లోనవడం కూడా అంతే యాంత్రికంగా మారిపోయింది. ప్రశాంత జీవనం కరవై స్ట్రెస్ చుట్టుముట్టడంతో పలు రకాల వ్యాధుల బారిన పడుతున్నారు. మరి ఒత్తిడి దూరం చేయాలంటే కొన్ని ఫుడ్స్ తీసుకోవాల్సిందే అంటున్నారు నిపుణులు. ప్రస్తుతం చాలామంది స్ట్రెస్ సృతి మించితే శరీరం స్పందించే తీరులో పలు ప్రతికూల ప్రభావాలకు లోనవుతున్నారు. దీనికి ఇంకా చాల కారణాలు ఉన్నాయి. ఒత్తిడి తీవ్రతరమైతే హార్మోన్లు విడుదలవడంతో హార్ట్ రేట్ పెరగడం, బీపీ పెరగడం వంటివి తలెత్తుతున్నాయి.ప్రస్తుతం చాలామంది స్ట్రెస్ సృతి మించితే శరీరం స్పందించే తీరులో పలు ప్రతికూల ప్రభావాలకు లోనవుతున్నారు. దీనికి ఇంకా చాల కారణాలు ఉన్నాయి. ఒత్తిడి తీవ్రతరమైతే హార్మోన్లు విడుదలవడంతో హార్ట్ రేట్ పెరగడం, బీపీ పెరగడం వంటివి తలెత్తుతున్నాయి. స్ట్రెస్ హార్మోన్లు అధికంగా విడుదలైతే జీర్ణక్రియ, పునరుత్పత్తి, శరీర పెరుగుదలలో లోపాలు ఎదురవుతున్నాయి. మానసిక ఒత్తిడిని శారీరక వ్యాయామంతో పాటు యోగ, ధ్యానం వంటి వాటితో అధిగమించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

ఆహార పదార్థాల్లో మార్పులు చేసుకోవడం ద్వారా మానసికంగా, శారీరంకంగా ఒత్తిడికి దూరం కావడమే కాకుండా డే అంతా యాక్టివ్‌గా ఉండవచ్చు. ప్రాసెస్డ్ ఫుడ్, రెడీ టూ కుక్, రెడీ టూ ఈట్ ఆహార పదార్థాలను దూరంగా ఉండాలి. పండ్లు, కూరగాయలు, ప్రొటీన్స్, నట్స్, సీడ్స్ వంటి ఆహార పదార్థాలు తినాలి. బీ విటమిన్ అధికంగా ఉండే గుడ్లు, చికెన్, లీన్ మీట్ వంటి ఆహారంతో కార్టిసాల్ పెరగకుండా జాగ్రత్తపడవచ్చు. దీంతో స్ట్రెస్ కూడా తగ్గుతుంది. చియా గింజలు, అవిసె గింజలు, ఆలివ్ ఆయిల్, ఫ్యాటీ ఫిష్ వంటి ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే ఆహారం ప్రతిరోజూ తీసుకుంటే ఒత్తిడిని అదిగమించవచ్చని అంటున్నారు ఆరోగ్య నిపుణులు,

# బట్టలపై పెన్ మరకలు చిటికెలో తొలగించే చిట్కా..!



స్కూల్ పిల్లలకు వారి బట్టలపై పెన్ ఇంక్ మరకలు పడటం సాధారణమే. అయితే బట్టలపై ఈ మరకలు ఓ పట్టాన తొలగిపోవు. చాలా మంది మహిళలకు ఉండే సమస్య ఇది. ముఖ్యంగా బట్టలపై కనిపించే పెన్ ఇంక్ మరకలు ఎంత ఉతికినా ప్రయోజనం ఉండదు. వీటిని తొలగించడం ఒక పెద్ద టాస్కే. ఇంట్లో గృహిణులు చేసే పనులకు అంతంటూ ఉండదు. నిద్ర లేచింది మొదలు అలుపెరుగక చేస్తూనే ఉంటారు. అయితే వారికి అతిపెద్ద తలనొప్పి పిల్లల బట్టలపై ఉండే మురికి వదిలించడం. బట్టల నుంచి మరకలు ఓ పట్టాన తొలగిపోవు. చాలా మంది మహిళలకు ఉండే సమస్య ఇది.

ముఖ్యంగా బట్టలపై కనిపించే పెన్ ఇంక్ మరకలు ఎంత ఉతికినా ప్రయోజనం ఉండదు. వీటిని తొలగించడం ఒక పెద్ద టాస్కే. స్కూల్ పిల్లలకు వారి బట్టలపై పెన్ ఇంక్ మరకలు పడటం సాధారణమే. కానీ దాన్ని వదిలించుకోవడం చాలా పెద్ద పని. దొరికిన సబ్బులన్నింటినీ ఉపయోగించినా.. ఫలితం ఉండదు. ఇలాంటి వారికి ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్ దీప్తి కపూర్ చక్కని చిట్కా చెబుతున్నారు. ఈ కింది వీడియోలో బట్టలపై ఇంక్ మరకలు చిటికెలో ఎలా వదిలించాలో వివరించారు. బట్టలపై ఇంక్‌ను తొలగించడానికి ఖరీదైన ఉత్పత్తులు అవసరం లేదు. మీ ఇంట్లో ఉండే కొన్ని సాధారణ వస్తువులు సరిపోతాయి. ముందుగా, పెన్ ఇంక్ తాకిన ప్రదేశంలో హ్యాండ్ శానిటైజర్, డెట్టాల్ లేదా సావ్లాన్ వంటి క్రిమినాశక ద్రవాన్ని కొద్ది మొత్తంలో పూయాలి. ఆ తర్వాత మృదువైన బ్రష్ (టూత్ బ్రష్) సహాయంతో తడిసిన ప్రాంతాన్ని సున్నితంగా రుద్దితే సరి. చిటికెలో మరక మాయం. అయితే బ్రష్‌తో గట్టిగా రుద్దడం చేయకూడదు. అలా చేయడం వల్ల ఫాబ్రిక్ దెబ్బతిని చిరిగిపోతుంది.

# భారతీయ సంప్రదాయంపై మనసుపడ్డ విదేశీ వనితలు



భారతీయ మహిళలకు వస్త్రధారణకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చింది చీర. కాలంలో వచ్చిన మార్పుల్లో భాగంగా చీరలను విదేశీవనితలు కూడా ధరించడానికి ఇష్టపడుతున్నారు. దీనికి నిదర్శనంగా అనేక సంఘటనలు మనకు కనిపిస్తూనే ఉన్నాయి. అయితే తాజాగా భారతీయు మగువులకు వన్నె తెచ్చిన చీరలను తాజాగా చైనీస్ మహిళలు ధరించారు. ఇందుకు సంబంధించిన ఒక వీడియోను భారతీయ వ్లాగర్ తన యూట్యూబ్ షార్ట్స్‌లో దీనిని పంచుకున్నాడు. ఈ వీడియో పలువురుని ఆకట్టుకుంది. ఒకప్పుడు చీరలు భారతీయ అమ్మాయిలకే పరిమితం. అయితే ఇప్పుడు ఈ ఆలోచన మారిపోయింది

భారతీయ సంస్కృతిని ప్రపంచంలోని వివిధ దేశాలు అనుసరిస్తున్నాయి. విదేశీయులు భారతీయ సంప్రదాయాలను, ఆచారాలు, ఆహారపు అలవాట్లను ఇష్టపడుతున్నారు. ఇప్పుడు దీనికి నిదర్శనంగా సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అవుతోంది. ఈ వీడియోను చూసిన భారతీయులు ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే మలేషియాలోని బాటు గుహలలో ఇద్దరు చైనీస్ మహిళలు భారతీయ సంప్రదాయానికి పట్టుగొమ్మ అయిన చీరలు ధరించి ఉన్నారు. వారిని ఒక భారతీయ వ్యక్తి చూశాడు . ఈ చైనీస్ మహిళలు చీరలలో బొమ్మల మాదిరిగా కనిపించారు. అతను వారి ఫోటోను క్లిక్ చేసి సంబరాలు చేసుకున్నాడు. ఒక భారతీయ వ్లాగర్ తన యూట్యూబ్‌లో చైనీయులు చీరలు ధరిస్తున్నారని చెప్పాడు. ఈ వ్లాగర్ ఆ మహిళలను ప్రశంసించాడు. వారు చీరలలో చాలా బాగున్నారని చెప్పాడు. దీనికి చైనీస్ మహిళలు చిరునవ్వుతో సమాధానం ఇచ్చారు. ఈ వీడియోలో ఇద్దరు మహిళలు ఫోటోకు పోజు ఇస్తున్నట్లు చూడవచ్చు. ఒకరు ఆకుపచ్చ చీర ధరించగా, మరొకరు ఎరుపు-గులాబీ రంగు కలయికతో ఉన్న చీర ధరించి ఉన్నారు. ఈ ఇద్దరు చైనీస్ యువతులు భారతీయ మహిళలా చీరలు కట్టుకున్నారు. అంతేకాదు చీరకు తగిన విధంగా నగలు, గాజులు, పువ్వులు ధరించారు. అక్కడ నడుస్తున్న ప్రజలు వారిని ఆశ్చర్యంగా చూశారు. మరో ప్రత్యేకత ఏమిటంటే గతంలో భారతీయ మహిళలు ఉపయోగించే బ్యాగులను పట్టుకుని వీరు ఫోటోషూట్ చేశారు.


# మిగిలిన అన్నంతో టేస్టీ మంచూరియా రెసిపీ..



చాలామంది ఇళ్లలో లంచ్ తర్వాత అన్నం మిగిలిపోతుంది. దాన్ని వేస్ట్ చేయకుండా ఈ సింపుల్?గా రుచికరమైన మంచూరియా రెసిపీ చేసుకోవచ్చు. ఇది చాల టేస్టీగా మీ ఇంట్లో అందరికి నచ్చేలా ఉంటుంది. మంచూరియా రెసిపీ తయారీకి కావాల్సిన పదార్థాలు: మిగిలిన అన్నం (సుమారు ఒక కప్పు), ఒక క్యాప్సికం, ఒక క్యారెట్, రెండు పచ్చిమిర్చి, ఓక్ పెద్ద ఉల్లిపాయ, ఉప్పు, కారం, ధనియా పొడి, జీలకర్ర పొడి, కార్న్‌ఫ్లోర్, నిమ్మకాయ, నూనె, వెల్లుల్లి, టమాట, టొమాటో కెచప్. ముందుగా, మిగిలిన అన్నాన్ని తీసుకొని, మిక్సీ జార్‌లో వేసి, నీరు ఏమీ కలపకుండా మెత్తగా గ్రైండ్ చేయాలి. అన్నం ముద్దలాగా మారాలి. ఒక పెద్ద బౌల్‌లో గ్రైండ్ చేసిన అన్నాన్ని తీసుకొని సన్నగా తరిగిన క్యాప్సికం, క్యారెట్, పచ్చిమిర్చి, పెద్ద ఉల్లిపాయ వేయాలి. ఇప్పుడు, మీ రుచికి తగ్గట్టుగా ఉప్పు (ఒక స్పూన్), కారం (ఒక స్పూన్), ధనియా పొడి (అర స్పూన్), జీలకర్ర పొడి (పావు స్పూన్), మైదా (అర కప్పు), కార్న్‌ఫ్లోర్ (రెండు స్పూన్లు) కలపాలి. చివరగా, అర నిమ్మరసం కలపాలి. బాగా కలిపిన ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న బాల్స్‌గా చేయాలి. చేతులకు కొంచెం నూనె రాసుకుంటే బాల్స్ సులభంగా తయారవుతాయి. తర్వాత ఒక పాన్‌లో నూనె వేసి బాగా వేడి చేయాలి. తర్వాత తయారు చేసుకున్న బాల్స్‌ను వేడి నూనెలో వేసి, మీడియం ఫ్లేమ్‌లో 10-15 నిమిషాల పాటు, గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేంతవరకు ఫ్రై చేయాలి. జాగ్రత్తగా తిప్పుతూ ఫ్రై చేయాలి. తర్వాత వాటిని తీసి పక్కన పెట్టండి. తర్వాత వేరే పాన్‌లో ఒక టేబుల్ స్పూన్ నూనె వేసి, సన్నగా తరిగిన ఐదు వెల్లుల్లి రెబ్బలు, ఒక పచ్చిమిర్చి వేసి ఫ్రై చేయాలి. సన్నగా తరిగిన పెద్ద ఉల్లిపాయ వేసి, 2-3 నిమిషాలు ఫ్రై చేయాలి. సన్నగా తరిగిన క్యాప్సికం, తురిమిన క్యారెట్ వేసి, బాగా ఫ్రై చేయాలి. తర్వాత సన్నగా తరిగిన టమాట వేసి, బాగా ఫ్రై చేయాలి. అందులో ఉప్పు (అర స్పూన్), కారం (అర స్పూన్), గరం మసాలా (అర స్పూన్), చాట్ మసాలా (అర స్పూన్) వేసి, కలపాలి. నాలుగు స్పూన్లు టొమాటో కెచప్ వేసి, ఒక నిమిషం సాటే చేయాలి. కుదిరితే సోయా సాస్, వినెగార్, చిల్లీ సాస్ కూడా వేసుకోవచ్చు.

తర్వాత మీరు ముందుగా ఫ్రై చేసి పెట్టుకున్న మంచూరియా బాల్స్‌ను సాస్‌లో వేసి లో ఫ్లేమ్‌లో ఒకటి లేదా రెండు నిమిషాలు కలపాలి. అంతే వేడి వేడిగా రుచికరమైన మంచూరియా తినడానికి సిద్ధంగా ఉంటుంది.

# కంటికి కాటుక పెట్టుకోవడానికి కారణం ఇదే



హిందూ ఆచారాలు, సంప్రదాయాలలో కాటుకను సౌందర్య, ఆధ్యాత్మిక కారణాల కోసం కళ్ళకు పూస్తారు. ఇది స్త్రీలు ఎక్కువగా పెట్టుకుంటారు. అలాగే శిశువులకు కూడా పెడుతూ ఉంటారు. చెడు కన్ను నుండి రక్షణ: కళ్ళకు కాటుక పెట్టుకోవడం వల్ల వ్యక్తులను ప్రతికూల శక్తి, చెడు కన్ను హానికరమైన ప్రభావాల నుండి రక్షిస్తుందని విస్తృతంగా నమ్ముతారు, ఇది అసూయ ద్వారా సంక్రమిస్తుందని హిందువులు నమ్ముతారు. కొన్ని సందర్భాలలో, కాజల్ దుష్టశక్తులను తరిమికొడుతుందని భావిస్తారు. అదృష్టానికి చిహ్నం: ఇది అదృష్టానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా హిందూ వివాహ వేడుకలలో దీవెనలు, శ్రేయస్సును తీసుకురావడానికి కళ్ళకు కాటుక ఉపయోగించ బడుతుంది. అందుకే కాటుక ధరించడం సంప్ర దాయంగా వస్తుంది. కంటి సంరక్షణ: కళ్ళకు చల్లదనం, ఉపశమనాన్ని కలిగించే లక్షణాల కోసం కాజల్‌ను కూడా ఉపయోగిస్తారు. ఇది ఒత్తిడి చికాకును తగ్గించడంలో సహాయపడుతుంది. కఠినమైన సూర్య కిరణాల నుండి సున్నితమైన కంటి ప్రాంతాన్ని రక్షించడానికి కాజల్‌ను ఉపయోగించారు. సౌందర్య మెరుగుదల: కాజల్ అనేది కంటి అలంకరణలో సాంప్రదాయ రూపం, ఇది కళ్ళ అందం, వ్యక్తీకరణను పెంచడానికి శతాబ్దాలుగా ఉపయోగించబడుతోంది. ఇప్పటికి చాలామంది కంటికి కాటుక పెట్టుకోవడం చూస్తూ ఉంటాం. ఆయుర్వేద ప్రయోజనాలు: కంటి సంరక్షణ, శ్రేయస్సులో దాని సంభావ్య ప్రయోజనాల కోసం కాజల్‌ను ఆయుర్వేద పద్ధతుల్లో కూడా ఉపయోగిస్తారు. కాజల్‌ను తరచుగా ఇంట్లో నెయ్యి దీపంలోని మసితో తయారు చేస్తారు. ఇది సులభమైన పద్ధతి.

# రెండు రోజుల్లో రికార్డు వసూళ్లు


## దూసుకుపోతున్న అఖిల్ 'లెనిన్'




అక్కినేని అఖిల్ హీరోగా నటించిన తాజా చిత్రం 'లెనిన్' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ విడుదలైన కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 37.2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా ప్రకటించింది. థియేటర్లలో అఖిల్ ఊరమాస్ నటనకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది.మంచి మౌత్ టాక్ రావడంతో సినిమా వసూళ్లు రోజురోజుకు పెరుగుతున్నాయి. "ప్రేక్షకుల మౌత్ టాక్ అద్భుతంగా పనిచేస్తోంది. రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా 37.2 కోట్ల గ్రాస్ సాధించి 'లెనిన్' దూసుకుపోతోంది" అంటూ నిర్మాణ సంస్థ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. చాలా కాలంగా సరైన కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న అఖిల్‌కు ఈ సినిమా రూపంలో అది లభించడంతో అక్కినేని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో గ్రామీణ నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఇందులో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో పాటు అన్నపూర్ణ స్టూడియోస్, మనం ఎంటర్‌ప్రైజెస్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించాయి. ఎస్ఎస్ తమన్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకు ప్రధాన బలంగా నిలిచిందని ప్రేక్షకులు చెబుతున్నారు. వీకెండ్ ముగిసే నాటికి ఈ వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఓటీటీల్లో సంచలనం సృష్టిస్తున్న మైథలాజికల్ డార్క్ థ్రిల్లర్ 'త్రికాల'

తెలుగు సినీ పరిశ్రమలో విభిన్నమైన మైథలాజికల్ డార్క్ థ్రిల్లర్‌గా రూపొందిన 'త్రికాల' సినిమా థియేటర్లలో మంచి స్పందన అందుకుని, ఇప్పుడు ఓటీటీ వేదికలపై సైతం సంచలనం సృష్టిస్తోంది. 'ూ ాఎతీఱజూ శీట +శీస' అనే ఆసక్తికరమైన సబ్‌టైటిల్‌తో వచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం జియో హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్, సన్‌నెక్స్ట్ వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో స్ట్రీమింగ్ అవుతూ టాప్ రేటింగ్‌తో ట్రెండ్ అవుతోంది. ప్రముఖ రేటింగ్ సంస్థ ఐఎండీబీ (×వీణఎ)లోనూ ఈ చిత్రం ఏకంగా 9.1 రేటింగ్ అందుకుని చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్‌గా నిలిచింది. శ్రద్ధా దాస్, మహేంద్రన్, అజయ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని దర్శకుడు మణి తెల్లగూటి అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమా కేవలం డైలాగులకే పరిమితం కాకుండా కర్మ సిద్ధాంతం, గో సంరక్షణ అవసరాన్ని మరియు పునర్జన్మల వైవిధ్యాన్ని విజువల్‌గా ఆవిష్కరించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తోంది. పౌరాణికతను ఆధునిక ప్రపంచంతో మేళవిస్తూ మైథాలజీ, సైకాలజికల్ హారర్, డార్క్ ఫాంటసీ అంశాలను సమన్వయం చేసిన దర్శకుడు మణి తెల్లగూటి ఈ సినిమాను ఒక విజువల్ వండర్‌గా మలిచారు. స్క్రిప్ట్ దశ నుంచే ప్రతి ఫ్రేమ్‌ను విజువల్‌గా డిజైన్ చేయడం ఆయన టెక్నికల్ నైపుణ్యాన్ని చాటుతోంది. ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లడంలో పవన్ చెన్న అందించిన డార్క్ విజువల్స్, షాజీద్ హ్యూమాయన్ అందించిన మైండ్ బ్లోయింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రధాన బలాలుగా నిలిచాయి. వైవిధ్యమైన కథాంశంతో రూపొందిన ఈ చిత్రం అటు థియేటర్లలో, ఇటు ఓటీటీల్లోనూ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ టాలీవుడ్‌లో సరికొత్త చర్చకు దారితీసింది.



# ఆకాశంలో కార్గిల్ యుద్ధం

## సిద్దార్థ్ 'ఆపరేషన్ సఫేద్ సాగర్' టీజర్ విడుదల

1999 కార్గిల్ యుద్ధంలో భారత వైమానిక దళం ప్రదర్శించిన అసమాన శౌర్య పరాక్రమాల నేపథ్యంలో తెరకెక్కిన హై-వోల్టేజ్ వార్ డ్రామా సిరీస్ 'ఆపరేషన్ సఫేద్ సాగర్'. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ఇండియా ఈ ప్రతిష్టాత్మక సిరీస్ యొక్క అధికారిక టీజర్‌ను తాజాగా విడుదల చేసింది. ఈ సిరీస్‌లో సిద్దార్థ్, జిమ్మీ షెర్గిల్, అభయ్ వర్మ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు. పర్వత శిఖరాల నుంచి ఆకాశం వరకు సరికొత్త ఉత్సాహంతో దూసుకెళ్లేందుకు సిద్ధమైన 'ది గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్‌కు చెందిన యువ వీరుల అసాధారణ పోరాటాన్ని, వారి దేశభక్తిని ఈ సిరీస్‌లో కళ్ళకు కట్టినట్లు చూపించబోతున్నారు. యథార్థ సంఘటనల ఆధారంగా, అత్యంత భారీ నిర్మాణ విలువలతో రూపొందిన ఈ యాక్షన్ డ్రామా సిరీస్ ఆగస్టు 7 నుంచి ప్రపంచవ్యాప్తంగా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది.




## అద్భుత దృశ్యకావ్యానికి

# ముహూర్తం ఫిక్స్

## - జూలై 24న 'రామాయణ' ట్రైలర్!



ఇండియన్ సినిమా హిస్టరీలోనే మోస్ట్ అవేటెడ్ మూవీగా నిలుస్తున్న 'రామాయణ' సినిమా నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. నితేష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్ (రాముడు), సాయి పల్లవి (సీత), రాకింగ్ స్టార్ యష్ (రావణాసురుడు) ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ పౌరాణిక చిత్రం యొక్క అఫీషియల్ ట్రైలర్ రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. జూలై 24న ఈ మూవీ ట్రైలర్‌ను ప్రపంచవ్యాప్తంగా చాలా గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. వేలాది సంవత్సరాలుగా భారతదేశ సంస్కృతికి, సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచిన రామాయణాన్ని ఈ తరం ఆడియన్స్‌కు నచ్చేలా సరికొత్తగా చూపించబోతున్నారు. హాలీవుడ్ రేంజ్ విజువల్ ఎఫెక్ట్స్, భారీ నిర్మాణ విలువలతో నమిత్ మల్హోత్రా ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. కంప్లీట్ ఇండియన్ సినిమా హిస్టరీలోనే ముందెన్నడూ చూడని విధంగా, ఊహించని రేంజ్ బడ్జెట్‌తో ఈ సినిమా రెడీ అవుతోంది. దేశం గర్వించే ఈ గొప్ప ఇతిహాసాన్ని వరల్డ్ వైడ్ ఆడియన్స్ ముందుకు గ్రాండ్‌గా తీసుకురాబోతున్నారు. కాగా, ఈ క్రేజీ మూవీ పార్ట్-1 ను ఈ ఏడాది దీపావళి కానుకగా థియేటర్లలో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు.



## దళపతి విజయ్ 'జననాయగన్'

# సెన్సార్ పూర్తి..

## కానీ విడుదల వాయిదా!

కోలీవుడ్ స్టార్, తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ కథానాయకుడిగా నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'జననాయగన్' ఎట్టకేలకు సెన్సార్ ఫార్మాలిటీస్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుంది. దాదాపు ఏడు నెలల సుదీర్ఘ నిరీక్షణ, పలు న్యాయపోరాటాల అనంతరం ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు (జదీఖీజ) 'ూ' (అడల్ట్) సర్టిఫికేట్‌ను జారీ చేసింది. హెచ్. వినోద్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ పొలిటికల్ యాక్షన్ డ్రామా చిత్రం మొత్తం 3 గంటల 3 నిమిషాల సుదీర్ఘ రన్‌టైమ్‌తో థియేటర్లలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. తీవ్రమైన రాజకీయ నేపథ్యం ఉన్న కథాంశం కావడంతో, సెన్సార్ బోర్డు సూచనల మేరకు విజయ్ క్యారెక్టర్ పేరు ఆధారంగా వచ్చే 'టీవీకే' డైలాగ్స్ రెఫరెన్స్‌లతో పాటు మరికొన్ని వివాదాస్పద సీన్లను మేకర్స్ మార్చడం లేదా మ్యూట్ చేసినట్లు తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో పూజా హెగ్డే, బాబీ డియోల్, మమితా బైజూ కీలక పాత్రలు పోషించారు. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి అదిరిపోయే సంగీతాన్ని అందించారు. వీఎన్ ప్రొడక్షన్స్ (ఖఎచీ ాతీశీసబష్‌ఱశీఅం) ఈ భారీ చిత్రాన్ని నిర్మించింది. అయితే మొదట ఈ సినిమాను జూలై 24న విడుదల చేయాలని భావించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ విడుదల తేదీ వాయిదా పడింది. త్వరలోనే సరికొత్త అధికారిక విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ స్పష్టం చేసింది.



## జాన్వీ కపూర్ పాత్రపై

# వచ్చిన విమర్శలకు చెక్

## - ఎడిటింగ్‌తో మంచి స్పందన!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన 'పెద్ది' థియేటర్లలో ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా తాజాగా ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతూ మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. అయితే ఈసారి సినిమా కథతో పాటు జాన్వీ కపూర్ పాత్రకు సంబంధించిన మార్పులు చర్చనీయాంశంగా మారాయి. సినిమా థియేటర్లలో విడుదలైన సమయంలో జాన్వీ కపూర్ పోషించిన పాత్రపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా ఆమెకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు కథకు పెద్దగా ఉపయోగపడలేదని, కొన్ని సన్నివేశాలు అనవసరంగా, అసభ్యంగా అనిపించాయని పలువురు ప్రేక్షకులు అభిప్రాయపడ్డారు. దీంతో జాన్వీ పాత్ర సినిమా విడుదల సమయంలో హాట్ టాపిక్‌గా మారింది.

అయితే నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన ఓటీటీ వెర్షన్‌లో మేకర్స్ కొన్ని మార్పులు చేసినట్లు తెలుస్తోంది. జాన్వీ కపూర్‌కు సంబంధించిన పలు సన్నివేశాలను కత్తిరించడం లేదా నిడివిని తగ్గించడం ద్వారా కథనాన్ని మరింత వేగంగా, సహజంగా తీర్చిదిద్దారు. ఈ మార్పుల వల్ల సినిమా ఫ్లో మెరుగుపడిందని, కథపై ప్రేక్షకుల దృష్టి మరింత కేంద్రీకృతమైందని సోషల్ మీడియాలో కామెంట్లు వినిపిస్తున్నాయి.

ఓటీటీ వెర్షన్ విడుదలైన తర్వాత జాన్వీ పాత్రపై గతంలో వచ్చినంత తీవ్ర విమర్శలు కనిపించడం లేదు. పాత్రను మరింత కుదించి, అవసరమైన మేరకే చూపించడంతో ప్రేక్షకుల నుంచి కూడా సానుకూల స్పందన వస్తోంది. థియేటర్లలో ఎక్కువగా చర్చకు దారితీసిన అంశం ఇప్పుడు పెద్దగా ప్రస్తావనకు రాకపోవడం విశేషం ఈ పరిణామం జాన్వీ కపూర్‌కు కూడా కొంత ఊరట కలిగించే అంశంగా సినీ వర్గాలు భావిస్తున్నాయి.

థియేటర్లలో ఆమె పాత్రపై వచ్చిన నెగెటివ్ కామెంట్లు ఓటీటీలో గణనీయంగా తగ్గడంతో, ఇప్పుడు ప్రేక్షకులు సినిమా మొత్తం కథ, రామ్ చరణ్ నటన, ఎమోషనల్ సన్నివేశాలపైనే ఎక్కువగా చర్చిస్తున్నారు. మరోవైపు, 'పెద్ది' ఓటీటీలో విడుదలైన వెంటనే నెట్‌ఫ్లిక్స్ ఇండియా ట్రెండింగ్ జాబితాలో అగ్రస్థానంలో నిలిచి తన సత్తా చాటుతోంది. రామ్ చరణ్ నటన, బుచ్చిబాబు సానా దర్శకత్వం, ఏ.ఆర్. రెహమాన్ సంగీతం ప్రేక్షకులను మరోసారి ఆకట్టుకుంటున్నాయి. థియేటర్లలో విజయాన్ని అందుకున్న ఈ చిత్రం, ఓటీటీలోనూ అదే స్థాయిలో ఆదరణ దక్కించుకోవడంతో డిజిటల్ వేదికపై కూడా విజయవంతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.

# పచ్చి మిరపకాయలు దివ్యౌషధం.



మనం తరచుగా చాలా వంటకాల్లో పచ్చి మిరపకాయలను కారపు రుచిని జోడించడానికి ఉపయోగిస్తాము.. కానీ కొంతమంది దానిని పచ్చిగా కూడా తీసుకుంటారు. కానీ కొంతమందికి మిరపకాయ రుచి చూడగానే నోరు మండడం ప్రారంభమవుతుంది. కానీ అలాంటి కారంగా ఉండే పదార్థం మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు. మనం తరచుగా చాలా వంటకాల్లో పచ్చి మిరపకాయలను కారపు రుచిని జోడించడానికి ఉపయోగిస్తాము.. కానీ కొంతమంది దానిని పచ్చిగా కూడా తీసుకుంటారు. కానీ కొంతమందికి మిరపకాయ రుచి చూడగానే నోరు మండడం ప్రారంభమవుతుంది. కానీ అలాంటి కారంగా ఉండే పదార్థం మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు.. అవును పచ్చి మిరపకాయ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పచ్చి మిరపకాయల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి బరువు తగ్గడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి, చర్మ ఆరోగ్యాన్ని కాపాడడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి.. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడాని సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి పచ్చి మిరపకాయ పేరు వింటేనే.. చాలా మంది భయపడతారు.. దీని మంట నషాళానికి ఎక్కుతుంది. ఎందుకంటే కారంగా ఉండటం వల్ల దానికి చాలా మంది దూరంగా ఉంటారు. అయితే.. దాని పోషక విలువలు గురించి తెలిస్తే.. అస్సలు వదిలిపెట్టరని.. మీరు అనుకున్నదానికంటే ఎక్కువగా ఉంటాయని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు. పచ్చి మిరపకాయలు విటమిన్ సి గొప్ప వనరుగా పరిగణిస్తారు. దీనితో పాటు ఇందులో బీటా-కెరోటిన్ కూడా ఉంటుంది.

. ఈ రెండు పోషకాలు మన చర్మానికి మేలు చేస్తాయి. ఇది చర్మం మెరుపు, బిగుతు, మెరుగైన ఆకృతిని నిర్వహించడంలో సహాయపడుతుంది. ఐరన్ సమృద్ధిగా ఉంటుంది: పచ్చి మిరపకాయలలో కూడా చాలా ఐరన్ ఉంటుంది. ఇది మన శరీరంలో రక్త ప్రసరణను పెంచడానికి చాలా ముఖ్యమైనది. దీని కారణంగా, మన శరీరానికి శక్తి లభిస్తుంది.. శరీరం చురుకుగా ఉంటుంది.. దీంతో మీరు ఎలాంటి అలసటను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు.. ఇనుము మన చర్మానికి కూడా మేలు చేస్తుంది.. ఇంకా బ్రెయిన్ ను చురుకుగా ఉంచుతుంది. శరీర ఉష్ణోగ్రత నియంత్రించబడుతుంది: పచ్చి మిరపకాయలలో క్యాప్సైసిన్ అనే సమ్మేళనం కనిపిస్తుంది. ఇది మెదడులోని హైపోథాలమస్ శీతలీకరణ కేంద్రాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రణలో ఉంచుతుంది.

భారతదేశం వంటి వేడి దేశాల ప్రజలకు పచ్చి మిరపకాయలను నమలడం ప్రయోజనకరంగా ఉంటుందంటున్నారు నిపుణులు.రోగనిరోధక శక్తి పెరుగుతుంది: పచ్చి మిరపకాయల్లో విటమిన్ సి ఉండటం వల్ల, ఇది మన శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఇంకా ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. ఇన్ఫెక్షన్ కారణంగా జలుబు - దగ్గుతో బాధపడేవారికి, పచ్చి మిరపకాయలు దివ్యౌషధం కంటే తక్కువ కాదు.. ఎందుకంటే ఇది శ్లేష్మాన్ని పలుచన చేస్తుంది.




## గొంతునొప్పి వేధిస్తోందా.?
## ఈ చిట్కాలతో త్వరిత ఉపశమనం

చాలామంది గొంతునొప్పి లక్షణాలతో బాధపడుతున్నారు. ఇంట్లో సులభంగా దొరికే పదార్థాలతోనే గొంతు నొప్పికి చెక్ పెట్టొచ్చు. ఫ్లూ లేదా ఇతర సమస్యలు కూడా గొంతునొప్పికి కారణం అవుతుంటాయి. యాసిడ్ రిఫ్లక్స్, కడుపుబ్బరం, బి-కాంప్లెక్స్ లోపం, విటమిన్స్ లోపం, ఫోలిక్ యాసిడ్ లోపం, ఐరన్ లోపం కూడా గొంతు నొప్పికి కారణం కావచ్చు. గొంతు నొప్పిని నివారించడానికి తేనె దివ్య ఔషదంగా పని చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాదు చికాకునూ తగ్గిస్తుంది. ఒక చెంచా అల్లం రసంలో ఒక చెంచా తేనె బాగా కలిపి తీసుకున్నట్లయితే గొంతు నొప్పి త్వరగా తగ్గిపోతుంది. శ్వాసనాళాలలో పేరుకుపోయిన శ్లేష్మం కూడా కరిగిపోతుంది. గోరువెచ్చని నీళ్లలో రాళ్ల ఉప్పువేసి పుక్కిలించినా శ్లేష్మం కరిగిపోతుంది. గొంతు నొప్పికి కారణం అయిన బ్యాక్టీరియాను అంతం చేస్తుంది. దీనివల్ల గొంతు నొప్పి నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చని వైద్య నిపుణులు చెపుతున్నారు. గొంతు నొప్పితో బాధపడేవారు రోజూ రెండు కప్పుల చామంతి టీ తాగితే ప్రయోజనం ఉంటుంది. చామంతి టీ రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. వేడినీళ్లలో చామంతి ఆకులు వేసి.. ఆవిరి పీల్చినా గొంతు నొప్పి, జలుబు లక్షణాలు త్వరగా తగ్గుతాయని నిపుణులు సూచిస్తున్నారు.ఒక కప్పు నీటిలో 1 నుంచి 2 టీస్పూన్ల యాపిల్ సైడర్ వెనిగర్ కలుపుకుని గంటకు ఒకసారి పుక్కిలిస్తే గొంతు నొప్పి నుంచి త్వరగా ఉపశమనం కలుగుతుంది.

అయితే ఇది మోతాదులో మాత్రమే వాడాలి. యాపిల్ సైడర్ వెనిగర్ అధిక వినియోగం అనేక సమస్యలకు కారణం. వెల్లుల్లి రెబ్బను నోట్లో పెట్టుకొని పదిహేను నిమిషాల పాటు నములుతూ రసాన్ని మింగుతూ ఉంటే గొంతు నొప్పి తగ్గిపోతుంది. కప్పు నీటిలో అరచెంచా మిరియాలపొడి వేసి మరిగించిన నీటిలో కొద్దిగా బెల్లం వేసి వేడివేడిగా తాగితే గొంతు నొప్పి తగ్గిపోతుంది.

## మూత్రం పసుపు
## రంగులో వస్తుందా..?

మూత్రం రంగు మనం తీసుకునే ఆహారం, నీరు.. ఆరోగ్యానికి నేరుగా సంబంధించినది. మూత్రం రంగు కొన్నిసార్లు ముదురు రంగులో ఉంటే, భయపడాల్సిన అవసరం లేదు.. కానీ ఇది ప్రతిరోజూ జరుగుతుంటే దానిని విస్మరించకూడదు. చాలా సార్లు, మనం ఉదయం నిద్రలేవగానే.. మూత్రం రంగు లేత పసుపు నుంచి ముదురు పసుపు వరకు ఉండటం మనం చూస్తాము. చాలా మంది దీనిని సాధారణమైనదిగా భావించి విస్మరిస్తారు.. కానీ ఇది శరీరం లోపల జరుగుతున్న కొన్ని ప్రక్రియలకు సంకేతం కావచ్చు. మూత్రం రంగు శరీరంలో ఉన్న నీటి పరిమాణం, ఆహారం, మందులు, ఆరోగ్య సంబంధిత పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఈ పరిస్థితి అప్పుడప్పుడు సంభవిస్తే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. కానీ ఇది ప్రతిరోజూ జరుగుతుంటే.. దానితో పాటు మంట, దుర్వాసన లేదా ఏదైనా ఇతర లక్షణాలు కూడా కనిపిస్తే.. అలాంటి వాటిని విస్మరించకూడదు.



ఇది మీ శరీరంలో విటమిన్లు అధికంగా ఉండటం లేదా ఇన్ఫెక్షన్, డీహైడ్రేషన్ వంటి పరిస్థితిని సూచిస్తుంది. ఉదయం మూత్రం పసుపు రంగులో ఉంటుంది.. ఎందుకంటే శరీరం రాత్రంతా నీరు లేకుండా ఉంటుంది. దీని కారణంగా మూత్రం మరింత గాఢంగా అంటే మందంగా మారుతుంది. దీనితో పాటు, శరీరంలో నీరు లేకపోవడంతో, మూత్రం రంగు మరింత ముదురు రంగులో కనిపిస్తుంది. కొన్నిసార్లు విటమిన్ సప్లిమెంట్లు, ముఖ్యంగా విటమిన్ బి కాంప్లెక్స్ తీసుకోవడం వల్ల మూత్రం పసుపు రంగులోకి మారుతుంది. డీహైడ్రేషన్ కాకుండా, శరీరంలో కొన్ని ఇన్ఫెక్షన్ లేదా మూత్రపిండాల సంబంధిత సమస్యలు అభివృద్ధి చెందుతున్నాయని ఇది సంకేతం కావచ్చు. ప్రతి సందర్భంలోనూ పసుపు మూత్రం.. వ్యాధికి సంకేతం కానప్పటికీ, అది చాలా కాలం పాటు కొనసాగితే, దానిని ఖచ్చితంగా తనిఖీ చేయాలి. సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ సుభాష్ జైన్ వివరిస్తూ.. నిరంతర పసుపు లేదా ముదురు మూత్రం (యెల్లో యూరిన్) అనేక ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. దీనికి అత్యంత సాధారణ కారణం డీహైడ్రేషన్. దీనితో పాటు, ఇది ఖు× అంటే మూత్ర నాళాల ఇన్ఫెక్షన్, కామెర్లు లేదా మూత్రపిండాల సమస్యలు లేదా కాలేయ వ్యాధుల సంకేతం కూడా కావచ్చు. బలమైన వాసన, మంట లేదా మూత్రంతో నురుగు వంటిది ఉంటే.. ఇవి ఇన్ఫెక్షన్ సంకేతాలు కావచ్చు.

కొన్ని సందర్భాల్లో, డయాబెటిస్ లేదా ప్రోస్టేట్ గ్రంథి సమస్యలు కూడా మూత్రం రంగు, పరిమాణాన్ని ప్రభావితం చేస్తాయి. దీనితో పాటు, గర్భిణీ స్త్రీలలో హార్మోన్ల మార్పుల కారణంగా కూడా మూత్రం పసుపు రంగులో కనిపించవచ్చు. మూత్రం రంగు నిరంతరం మారుతూ ఉంటే, వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం..

## తక్కువ టైం నిద్రపోతున్నారా.?
## గుండె సమస్యలు వస్తాయి జాగ్రత్త..



మీరు ఎక్కువ సమయం నిద్రపోతున్నారా? అయితే మీ గుండె పదిలం అంటున్నారు వైద్య పరిశోధకులు. పడుకునే సమయంలో మార్పులు సంభవిస్తే నేరుగా గుండెపై ఎఫెక్ట్ పడుతుందని అంటున్నారు. మరి సరైన నిద్ర లేకపోవడం వల్ల నష్టాలు ఏంటి.? గుండెకు ఎలాంటి సమస్యలు వస్తాయి.? అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కొలంబియా పరిశోధకులు నిద్ర, గుండె పనితీరుపై పరిశోధనలు జరిపారు శాస్త్రవేత్తలు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కనీసం 7 గంటల నుంచి 9 గంటల వరకు నిద్ర పోవాల్సిందేనని అంటున్నారు ఆరోగ్య నిపుణులు.మధ్య రాత్రిలో ఎక్కుసార్లు మెలకువ వచ్చినా, నిద్రవేళలో చిన్నపాటి తేడా వచ్చినా గుండె అనారోగ్య సమస్యలు ఖాయం! అంటున్నారు ఈ పరిశోధన జరిపిన శాస్త్రవేత్తలు, వైద్య నిపుణులు. అందుకే టైం ప్రకారం నిద్ర అవసరం. మీరు అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉండాలంటే కచ్చితంగా మంచి నిద్ర అవసరం అని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. తాజాగా 35 మంది ఆరోగ్యంగా ఉన్న మహిళలపై 12 వారాలపాటు కొలంబియా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. నిద్ర సమయంలో మార్పులు రావడం వల్ల వీరి గుండె ఆరోగ్యంపై ప్రభావం పడినట్లు గుర్తించారు యూనివర్సిటీ పరిశోధకులు. చీనూ సంస్థ అధ్యయనం ప్రకారం కూడా ప్రతి ఒక్కరికీ రోజుకు 7 గంటల నుంచి 9 గంటల పాటు నిద్ర అవసరమని చెబుతున్నారు. సో.. తెలిసింది కదా. మీ గుండె కూడా ఆరోగ్యంగా ఉండాలంటే మంచి నిద్ర అలవాటు చేసుకోవడం ఉత్తమని అంటున్నారు నిపుణులు. లేదంటే గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే సరైన నిద్ర అవసరం.

## గోరు వెచ్చని పాలలో
## ఎండుద్రాక్షలు కలిపి తాగండి..

**ఈ సమస్యలన్నీ పరార్..!**



ఎండుద్రాక్షలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. మలబద్ధకం, అజీర్ణం సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. రాత్రి పడుకునే ముందు పాలు, ఎండుద్రాక్షలు తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య తగ్గుతుంది. ఎండుద్రాక్షలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. నిజానికి పాలు, ఎండుద్రాక్ష రెండూ శక్తికి మంచి వనరులు. రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల రోజు అలసట నుండి ఉపశమనం లభిస్తుంది. రాత్రి పడుకునే పది నిమిషాల ముందు ఒక గ్లాసు గోరువెచ్చని పాలు తాగాలని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. గోరువెచ్చని పాలలో కొన్ని ఎండుద్రాక్షలు కలిపి తాగడం అలవాటు చేసుకుంటే మీకు రెట్టింపు ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని అంటున్నారు. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఎండుద్రాక్షలో ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం వంటివి దొరుకుతాయి.రాత్రి పడుకునే ముందు పాలు, ఎండుద్రాక్షలు తీసుకోవడం వల్ల మంచి నిద్ర వస్తుంది. నిద్ర నాణ్యత కూడా మెరుగుపడుతుంది. రాత్రి పడుకునే ముందు పాలు, ఎండుద్రాక్షలు తీసుకోవడం వల్ల ఎముకలు బలపడతాయి. ఈ రెండింటిలోనూ కాల్షియం పుష్కలంగా ఉంటుంది. జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎండుద్రాక్షలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. మలబద్ధకం, అజీర్ణం సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. రాత్రి పడుకునే ముందు పాలు, ఎండుద్రాక్షలు తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య తగ్గుతుంది. ఎండుద్రాక్షలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. నిజానికి పాలు, ఎండుద్రాక్ష రెండూ శక్తికి మంచి వనరులు. రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల రోజు అలసట నుండి ఉపశమనం లభిస్తుంది.

## చేతులు, కాళ్ళు
## చెమటపడుతున్నాయా?

కాలంతో సంబంధం లేకుండా చాలా మందికి చేతలు కాళ్ళల్లో చెమట ఎక్కువగా పడుతుంటుంది. ఏ పని చేయకపోయినా అరచేతులు, పాదాలకు చెమటలు వస్తుంటాయి. దీన్ని సమస్యగానే భావించాల్సి ఉంటుంది. అయితే కొన్ని టిప్స్ పాటిస్తే మాత్రం ఈ సమస్యను నివారించవచ్చు.చేతలు, కాళ్ళల్లో చెమట ఎక్కువగా పడుతున్నవారు చేతులు, కాళ్ళని ఎప్పటికప్పుడు శుభ్రంగా క్లీన్ చేసుకోవలి. హార్డ్ సోప్స్ కాకుండా మైల్డ్ సోప్స్ వాడడం వల్ల చాలా వరకూ సమస్యను నివారించవచ్చు. అరికాళ్ళలో చెమట వచ్చే వారు మృదువైన కాటన్ సాక్స్‌లు ధరించాలి.




చేతులు, కాళ్ళు ఎక్కువగా చెమట పట్టే సమస్య ఉన్నవారు బ్లాక్ టీ వడడం వల్ల అందులో ఉండే అస్ట్రింజెంట్ లక్షణాలు అధిక చెమటని తగ్గిస్తాయి. బ్లాక్ టీతో మరెన్నో అనారోగ్య సమస్యలు సమస్యలు కూడా దూరం అవుతాయని నిపుణులు చెబుతున్నారు. యాపిల్ సైడర్ వెనిగర్ నీటిలో మిక్స్ చేసి అందులో చేతులు, కాళ్ళు 15 నిమషాల పాటు ఉంచడం ద్వారా అందులోని యాంటీ మైక్రోబియల్ గుణాలు అధిక చెమటను తగ్గిస్తాయి. దీంతో ఈ సమస్య మెల్లగా తొలగిపోతుంది. బేకింగ్ సోడా పేస్టును చేతులు, పాదాలకు అప్లై చేసి 15, 20 నిమిషాలు అలాగే ఉంచి చల్లని నీటితో వాష్ చేయడం ద్వారా ఫలితం ఉంటుంది. నిమ్మరసంలో 2 చెంచాల నీళ్ళు కలిపి అరచేతులు, అరికాళ్ళపై రాసుకోవాలి. దాంతో అరచేతులు, అరికాళ్ళలో చెమట తగ్గిపోయే అవకాశం ఉంటుంది. అరచేతులు, అరికాళ్ళకి అధిక చెమటని నియంత్రించడానికి గంధపు పొడిని వాడొచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. గంధం, రోజ్ వాటర్‌తో మిక్స్ చేసి అరచేతులు, అరికాళ్ళకు అప్లై చేసి 15 నిమిషాల తర్వాత క్లీన్ చేసుకుంటే అధిక చెమట సమస్య నుంచి బయటపడే అవకాసం ఉంది.

# సర్ ప్రక్రియను పరిశీలించిన మహేశ్వరం ఈఆర్వో/ఆర్డీఓ ఎన్. జగదీశ్వర్ రెడ్డి

## – హెల్ప్ డెస్క్ లతో ఊపందుకున్న సర్ ప్రక్రియ






**ఎల్బీనగర్, జూలై 12 (భారత శక్తి):** ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో మహేశ్వరం నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ), రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎన్. జగదీశ్వర్ రెడ్డి సరూర్‌నగర్ మండల్, సర్కిల్ పరిధిలోని, క్రాంతినగర్, హుడా కాలనీ, ఆర్కేపురం కమ్యూనిటీ హాల్‌ను సందర్శించి జరుగుతున్న పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న సర్ ప్రక్రియ పురోగతిని పరిశీలించిన ఆయన,ఊపందుకున్న సర్ ప్రక్రియ జరిపే విధానాన్ని,బూత్ లెవల్ అధికారులు సూపర్వైజర్లు, ఎన్నికల సిబ్బందితో సమావేశమై చేపడుతున్న కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, పరిశీలన, ఓటర్ల వివరాల ధ్రువీకరణ, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం, డేటా నమోదు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అనర్హుల పేర్లు తొలగింపు, చిరునామా మార్పులు, ఇతర సవరణల విషయంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దరఖాస్తులను వేగంగా స్వీకరించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.సర్ ప్రక్రియలో పాల్గొంటున్న బీఎల్‌వోలు ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ, అవసరమైన పత్రాల గురించి స్పష్టమైన సమాచారం అందించాలని, ప్రతి దరఖాస్తును నిబంధనలకు అనుగుణంగా పరిశీలించాలని సూచించారు. ఓటరు జాబితాల ఖచ్చితత్వాన్ని పెంపొందించడమే ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అనంతరం,రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లలో రికార్డులు, దరఖాస్తుల నిర్వహణ విధానం, సిబ్బంది పనితీరును పరిశీలించిన ఈఆర్వో/ఆర్డీఓ, సర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్న అధికారులను అభినందించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ పి. వేణుగోపాల్ ఏఈఆర్ఓ శ్రీనివాస్ రావు, నర్సింగ్ రావు,సూపర్ వైజర్ ప్రవీణ్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండేలా నాయకులు కృషి చేయాలి

## – ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్ బీ నగర్, జూలై 12 (భారత శక్తి):** ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఆదివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తమ నివాసంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి రామారావుతో ముందుగానే మన నియోజకవర్గ పరిధిలోనే మన భారాస పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని దానిలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నాయకులకు సూచించారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణల కోసం అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత ఎన్నికల అధికారులను వెంటనే సంప్రదించాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ సర్కిల్‌లో అక్రమ కట్టడాల పర్వం

## సెలవులే అండగా.. రాత్రికి రాత్రే నిర్మాణాలు!

**– సామాన్యులకి ఒక నీతి.. బడాబాబులకి ఒక రీతి!**
**– ఉప్పల్ డిపో ఎదురుగా జోరుగా సాగుతున్న అక్రమ షెడ్ నిర్మాణం**



**బోడుప్పల్, జూలై 12 (భారత శక్తి):**బోడుప్పల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో అక్రమ కట్టడాల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రభుత్వ యంత్రాంగం వీక్-ఎండ్ సెలవుల్లో ఉన్న సమయాన్ని ఆసరాగా చేసుకుని, అక్రమార్కులు రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలను పూర్తి చేస్తున్నారు. తాజాగా ఉప్పల్ డిపో ఎదురుగా వెలుస్తున్న షెడ్ నిర్మాణం, స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

### సెలవుల్లో ‘ఆపరేషన్’.. అధికారులు ఎక్కడ?

సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు రోజులు వస్తే చాలు, అక్రమార్కులకు పండగ వాతావరణం నెలకొంటుంది. అధికారులు అందుబాటులో ఉండరనే నిర్లక్ష్యంతో పకడ్బందీ ప్రణాళికతో పనులు చేపడుతున్నారు. వరంగల్ జాతీయ ప్రధాన రహదారి పక్కనే, ఉప్పల్ డిపో ఎదురుగా జరుగుతున్న ఈ అక్రమ షెడ్ నిర్మాణం కేవలం 24 గంటల్లోనే పూర్తి కావడం వెనుక బడా నేతల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పార్టీకి చెందిన ఓ స్థానిక నేత కనుసన్నల్లోనే ఈ నిర్మాణం జరుగుతోందని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

### చట్టం అందరికీ సమానమేనా?

“సామాన్యుడు చిన్న గది కట్టుకుంటే నోటీసుల పేరుతో విరుచుకుపడే అధికారులు, ఇలాంటి అక్రమ నిర్మాణాలను ఎలా చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు?” అని స్థానికులు




నిలదీస్తున్నారు. బడా బాబులకు ఒక న్యాయం, సామాన్యులకు మరో న్యాయం అన్నట్లుగా టౌన్ ప్లానింగ్ విభాగం తీరు ఉందని ప్రజలు మండిపడుతున్నారు. నిబంధనలను గాలికి వదిలేసి, రహదారిని ఆక్రమిస్తూ చేస్తున్న ఈ నిర్మాణాలపై అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలని డిమాండ్




చేస్తున్నారు.

### మొద్దు నిద్ర వీడేదెప్పుడు?

బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ కట్టడాలు ఏటా పెరుగుతున్నా, చర్యలు మాత్రం నామమాత్రంగానే ఉంటున్నాయి. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు మొద్దు నిద్ర వీడి, క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. ఒకవేళ ఆ నిర్మాణానికి అనుమతులు లేకపోతే, తక్షణమే వాటిని తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో అక్రమ కట్టడాలు సర్వసాధారణమై, ప్రణాళికాబద్ధమైన నగర అభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని మేధావులు హెచ్చరిస్తున్నారు.

### నిజనిర్ధారణ జరగాలి

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే విచారణ చేపట్టాలి. అక్రమంగా నిర్మిస్తున్న షెడ్లకు ఎవరు అనుమతి ఇచ్చారో, ఎవరి అండదండలు ఉన్నాయో వెలికితీయాలని ప్రజలు కోరుతున్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని నిరూపించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంది.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలకు అండగా బీఆర్ఎస్ నాయకులు

**– గణేష్‌పురి, న్యూ ఎంసీహెచ్, మున్సిపల్ కాలనీ వాసులకు పేపర్‌వర్క్‌లో సహాయం**



**ఎల్బీనగర్, జూలై 12 (భారత శక్తి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సొంటి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గణేష్‌పురి, న్యూ ఎంసీహెచ్, మున్సిపల్ కాలనీ ప్రాంతాల ప్రజలకు ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో స్థానికులకు అవసరమైన పత్రాల పరిశీలన, దరఖాస్తుల పూరణ (పేపర్‌వర్క్)లో సహాయం చేసి, పూర్తి చేసిన ఫారాలను సంబంధిత బీఎల్‌వోలకు సమర్పించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసుకునేలా బీఆర్ఎస్ నాయకులు సహకారం అందించారు. కార్యక్రమంలో సాయి ప్రశాంత్, రామకృష్ణ, జలంధర్, పులి కిరణ్, శ్రవణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మతిమరుపుతో సందరాజు వెంకటయ్య అదృశ్యం



**ఎల్బీనగర్,జూలై 12 (భారత శక్తి):** నాగర్ కర్నూల్ జిల్లా తెక్కపల్లి గ్రామ వాస్తవ్యుడు సందరాజు వెంకటయ్య మద్యం తాగుడు వలన వచ్చిన మతిమరుపుతో మాతా లక్ష్మి నగర్ లో ఉండే కుమారుడు రవీందర్ ఇంటి నుండి సోమవారం మధ్యాహ్నం ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదని, అన్నీ చోట్లా వెతికినా జాడ తెలియలేదని ప్రైవేట్ ఉద్యోగం చేసే కొడుకు రవీందర్ సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారని సీఐ శ్రీశైలం తెలిపారు.

# ఎస్ ఐ ఆర్ దరఖాస్తు నమోదుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి




**– జిన్నారం మున్సిపల్ రాళ్లకత్వ గ్రామ కౌన్సిలర్ ఆది గీత రామకృష్ణ పిలుపు**

**జిన్నారం, జూలై 12 (భారత శక్తిన్యూస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన ఫారాలను నమోదు చేయించుకోవాలని జిన్నారం మున్సిపల్ రాళ్లకత్వ గ్రామ కౌన్సిలర్ ఆది గీత రామకృష్ణ కోరారు. ఓటర్ల పూర్తి సమర్పించుటకు రాళ్లకత్వ గ్రామ వాడు కార్యాలయానికి విచ్చేసి దరఖాస్తులను అధికారులు సమర్పించాలి అన్నారు, దరఖాస్తు నమోదు విషయంలో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులకు ప్రత్యేక సహాయం అందిస్తూ ఫారాల నమోదు చేపడుతున్నట్లు కౌన్సిలర్ ఆదిగీత రామకృష్ణ పేర్కొన్నారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని,

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446,
Cell: 9550336688,94405 08078 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy,Executive Editor: M.Venugopal Reddy